మేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
# ఆదివారం
5.1.2025



## చైర్మన్‌తో ముఖాముఖి



**నూకారపు సూర్యప్రకాశరావు**
**చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య**

**వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మరో సారి విదేశీ పర్యటనకు వెళ్లేందుకు సిద్ధమవుతోన్నారని వార్తలొస్తున్నాయి. ఈ క్రమంలో తన విదేశీ పర్యటనకు అనుమతి కోరుతూ హైదరాబాద్ నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారని. ఈ నెల 11వ తేదీ నుంచి రెండు వారాల పాటూ తన విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఆ పిటిషన్లో పేర్కొన్నారని తెలుస్ఓంది. ఎన్నికల అనంతరం విదేశాలకు వెళ్లాలనుకున్నా కుదరక పోవటంతొ ఈ సారి. కుటుంబ సమేతంగా లండన్ వెళ్లాలనుకొన్న జగన్ ఆకాంక్ష నెరవేరుతుందా?**

**– వల్లూఊరి శ్రీనివాస చక్రవర్తి, రాజమండ్రి.**

అవును మీరన్నది వాస్తవమే శ్రీనివాస్గారూ... ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఈ మేరకు విదేశీ ప్రయాణానికి అనుమతి కోసం హైదరాబాద్ నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆస్తుల కేసులో నిందితుడిగా ఉన్న జగన్ విదేశీ ప్రయాణానికి అనుమతించొద్దని సీబీఐ కోర్టులో అభ్యంతరం తెలియజేసింది. ఆస్తుల కేసు విచారణలో ఇప్పటికే ఆలస్యం జరుగుతోందని.. గతంలోనూ ఈ కోర్టు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జగన్ విదేశీ ప్రయాణానికి ఉదారంగా అనుమతులు ఇచ్చిందని సీబీఐ లాయర్ గుర్తు చేశారు. ఆస్తుల కేసు విచారణలో జాప్యానికి పిటిషనర్ కారణం కాదని జగన్ తరపు లాయర్ వాదనలు వినిపించారు.

ఈ కేసు వాయిదా వేయాలని ఎప్పుడూ కోరలేదని.. గతంలోనూ విదేశీ పర్యటనలో కోర్టు షరతులను ఉల్లంఘించలేదని కోర్టుకు తెలిపారు. తన కుమార్తె గ్రాడ్యుయేషన్కు హాజరు కావడానికే విదేశాలకు వెళుతున్నానను అన్నారు. ఈ మేరకు ఇరువర్గాల తరపు వాదనలు విన్న న్యాయమూర్తి నిర్ణయాన్ని ఈ నెల 8కి వాయిదా వేశారు. ఈ నెల 11 నుంచి రెండు వారాలపాటు విదేశీ ప్రయాణానికి అనుమతించాలని జగన్ హైదరాబాద్ నాంపల్లి సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 16న లండన్లో తన కుమార్తె గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ఉన్నందున విదేశాలకు వెళుతున్నట్లు పిటిషన్లో పేర్కొన్నారు. గతేడాది సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తర్వాత వైఎస్ జగన్ కుటుంబంతో కలిసి విదేశీ పర్యటనకు వెళ్లారు. వైఎస్ జగన్ తన కుటుంబంతో కలిసి లండన్ వెళ్లిన సంగతి తెలిసిందే.. ఆ తర్వాత ఎన్నికల ఫలితాల ముందు ఆయన స్వదేశానికి తిరిగి వచ్చారు. ఎన్నికల ఫలితాల తర్వాత కూడా వైఎస్ జగన్ లండన్ వెళ్లడానికి అనుమతి కోరుతూ నాంపల్లి సీబీఐ కోర్టును ఆశ్రయించగా.. పాస్పోర్టుకు సంబంధించిన సమస్యతో ఆ పర్యటను రద్దు చేసుకున్నారు. మళ్లీ ఇప్పుడు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ మరోసారి పిటిషన్ దాఖలు చేశారు. మరి హైదరాబాద్ నాంపల్లి సీబీఐ కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు భాషను మరింత విస్తృతంగా ఉపయోగించాలని నిర్ణయంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ఉత్తర్వులు అన్నీ తెలుగులోనే ఇవ్వాలని అన్ని శాఖలకు ఆదేశాలు జారీ చేయం విశేషం. దీనిపై మీరేమంటారు**

**– వాసుపల్లి విష్ణుప్రియ, విజయవాడ**

మీరన్నది నిజమే ప్రియగారూ జీవోలన్నీ ఇప్పటి వరకూ ఇంగ్లిష్ లో మాత్రమే వస్తున్నాయి. వాటినే జీవోఐఆర్ వెబ్ సైట్ లో అప్ లోడ్ చేస్తున్నారు. అయితే ఈ జీవోలు సామాన్య ప్రజలకు అర్థం కావు. తెలుగు అధికార భాష అయిన ఆంధ్రప్రదేశ్ లో తెలుగులో ఉత్తర్వులు ఇవ్వాలని, తెలుగులోనే పరిపాలన సాగాలని చాలా కాలం నుంచి భాషాభిమానులు డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికి ఈ డిమాండ్ ను అంగీకరించింది.. ఇటీవల ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. అందులో పలువురు తెలుగు భాషను కాపాడుకోవడానికి ఏం చేయాలో సూచనలు చేశారు. అలాగే చంద్రబాబు శుక్రవారం హైదరాబాద్ లో ప్రపంచ తెలుగు మహాసభల సమాఖ్య సభలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. నిజానికి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులోనే ఉండాలన్న అభిప్రాయం ఉన్నప్పటికీ పూర్తిగా జీవోలన్నీ ఇంగ్లిష్ కే పరిమితమయ్యాయి. ఇక నుంచి పద్ధతి మార్చాలని నిర్ణయించుకున్నారు. పాలనా పరంగా తెలుగు రాని అధికారులు కూడా ప్రభుత్వంలో ఉంటారు. ఇంగ్లిష్ కూడా జీవోలు ఉండటం వల్ల చాలా మందికి విషయాలపై స్పష్టత ఉంటుందని.. ఇంగ్లిష్ లో కూడా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయనున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు.. తమ భాషను కాపాడుకుంటూనే.. ఇంగ్లిష్ లో ప్రావీణ్యం సంపాదించి ముందుకెళ్తున్నారని కానీ తెలుగు వాళ్లు మాత్రం ఇంగ్లిష్ మాత్రమే నేర్చుకోవాలన్నట్లుగా పరిస్థితి మారిందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేసతున్నారు. దీన్ని మార్చే క్రమంలో తెలుగుకు ప్రాధాన్యత కల్పిస్తున్నారు.

ఇప్పుడు అధికార ఉత్తర్వులు తెలుగులో వస్తే ప్రజలకు కూడా అర్థమవుతాయి. దీని వల్ల పాలనపై ప్రజల్లో అవగాహన పెరిగే అవకాశం కూడా ఉంటుంది. ప్రభుత్వ నిర్ణయంపై పలువురు భాషాభిమానులు సంతృప్తి వ్యక్తం చేసే అవకాశం ఉంది.


## లెజెండ్

### అంధులకు అక్షర జ్ఞానం ప్రసాదించిన

# దేవుడు బ్రెయిలీ



అంధులకు అక్షర జ్ఞానం ప్రసాదించిన దేవుడు బ్రెయిలీ జన్మదినం ప్రతి సంవత్సరం జనవరి 4న వరల్డ్ బ్రెయిలీ డేగాజరుపుకుం టాం 2019లో మొట్టమొదటి సారిగా ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని జరుపుకున్నాం. యునైటె డ్ నేషన్ జనరల్ అసెంబ్లీ బ్రె యిలీ డే ను అధికారికంగా గుర్తిం చింది కేవలం స్పర్శ ద్వారా నే అక్షర జ్ఞానాన్ని ప్రపంచ జ్ఞా నాన్ని తెలుసుకొనే మార్గాన్ని కనిపెట్టిన బ్రెయిలీ కళు ్ళకనిపిం చని వారిలో జ్ఞాన జ్యోతినివెలి గించారు 1809 లో ఫ్రెంచ్ లో జన్మించారు. నాలుగేళ్లప్రాయం లోనే జరిగిన ప్రమాద కారణం గా రెండు కళ్ళు పోగొట్టుకొని చూపు కోల్పోయారు. అందు లకు లావుగా ఎత్తుగా రాసిన అక్షరాల ద్వారా చదువు చెప్పే ప్యారిస్ లోని ఓ స్కూల్లో చేరా డు. విద్యార్థిగా అత్యుత్తమ ప్ర తిభను కనబరిచి 17 ఏళ్ల వ చ్చేసరికి అదే స్కూల్లో టీచర్ చేరినారు. అంధుల లిపిలో ఉన్న లోపాలను సరిచేస్తూ లో త్రైన పరిశోధన చేసి బ్రెయిలీ లిపిని సృష్టించారు దీన్నే చుక్క ల లిపి అంటారు కంటిచూపు లేనివారు సులభంగా చదవ డం రాయడం నేర్చుకోవచ్చు. భగవద్గీత తో పాటు చాలా పు స్తకాల అచ్చువుతున్నాయి. పబ్లిక్ ప్లేస్ లో కూడా బ్రెయిలీ లిప్ లో విషయాన్ని వివరించే లా ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయంటే దీనికి తొలి అడుగుపడింది బ్రెయిలీ వల్లనే. ఇత ని స్మృత్యార్థం భారత దేశంలో కూడా రెండు రూపాయల జ్ఞా నాన్ని విడుదల చేసింది ఈ లిపిలో కొన్ని దినపత్రికలు కూ డా స్పెషల్ మ్యాగజైన్ లు కూ డావెలుబడుతున్నా యి. యునె స్కో గుర్తింపు పొందిన ప్రాంతా ల్లో బ్రెయిలీ లిపీలో సమాచా రం ఉ ఒడడం తప్పనిసరి. కం ప్యూటర్ కీబోర్డ్ లు స్మార్ట్ ఫోన్ ఫిజికల్ కీబోర్డ్ లో కూడా బ్రెయి లీ స్క్రిప్ట్ ను పొందుపరుస్తూ టెక్నాలజీ పరంగా మరింత ముందుకు అంధుల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపుతూ వారు కూడా సాధారణ జీవితం గడి పేలా ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ ను అనుసరించేందుకు మార్గము సుగుమం అవు తు న్న ప్రస్తుత తరుణంలో వెలుగు లు నింపిన లూయి బ్రెయిలీ ని మనం జ్ఞాపకం చేసుకోవడం ధర్మం. చార్లెస్ బార్బీ సృష్టించి న మిలిటరీ క్రిప్టోగ్రఫీఇన్స్పిరేష న్ తో బ్రెయిలీ చుక్కల లిపికే ప్రాణం పోశారు 1829లో బ్రె యిలీ లిపిని మొట్టమొదటి సారిగా ముద్రించారు. ఆ త ర్వాత 8 ఏళ్లకు మరిన్నిమార్పు లు చేర్పులతో ఈ భాషను ము ద్రించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే తన ఆరోగ్యం పై ని ర్లక్ష్యం వహించిన బ్రెయిలీ టిబి తో మరణించారు. మన దేశం లోను రాష్ట్రాల లోను ప్రభుత్వ ఆద్వర్యంలో అంధులకు పాఠశాల లు కళాశాల లు ఏర్పాటు చేసి ప్రోత్సహించాలి.




**ఉమాశేషారావు వైద్య**
**9440408080**

## నవ కవిత్వం

### గుర్తుంచుకో




నీ మనసును గాయ
పరిచిన వారిని మరచిపో
ప్రతి రోజు ప్రేమించే వారిని
గుర్తుంచుకో  నిన్ను
ఏడిపించిన గతాన్ని మరచిపో
నీ చిరునవ్వుకు
కారణమైన వర్ధమాన
పరిస్థితులపై దృష్టి పెట్టు
నీ బాధలను మరచిపో
అది నేర్పిన పాఠాన్ని గుర్తుంచుకో
దుఃఖాలను మరచిపో
సంతోషాలను గుర్తుంచుకో
నీకు సహాయం చేసిన
వారిని గుర్తుంచుకో
ఆపన్నులకు ఆదుకో
వారి గుండెల్లో నిలిచిపో
నీకు జరిగిన అవమానాలను
మరచిపో
నీవు సాధించిన విజయాలు
గుర్తుంచుకో
నీ మనసులో బాధ
ఉన్నప్పుడు నవ్వడం నేర్చుకో
ఇతరుల మనసు
భాధగా ఉన్నప్పుడు
నవ్వించడం నేర్చుకో
జీవితంలో ఆందోళన మరచిపో
ఆనందాలను గుర్తుంచుకో
జ్ఞానాన్ని బోధించిన
గురువులనుగుర్తుంచుకో
ఉపకారం మరువకు
పుట్టిన ఊరును
ఆదరించిన  గడ్డను
అభిమానించిన
వ్యక్తులను గుర్తుంచుకో
మహనీయులజి
మాటలు గుర్తుంచుకో
మానవాభివృద్ధికైజి
ముందుకు సాగిపో

**నేదునూరి కనకయ్య**
**9440245771**

## లేఖలు

**ముఖచిత్ర కథనం**

**రాజ్‌కపూర్ శతజయంతి సందర్భంగా ఆదివారం అనుబంధంలో ప్రచురించిన వ్యాసం చాలా విశేషాలన** అన్ని పత్రికలకు విభిన్నంగా భిన్న అంశాలను ముఖపత్ర కథనాలుగా ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. ఈ తరహా మరిన్ని కథనాలు ప్రచురించాలని కోరుతున్నా ము.




సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఒతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుం టుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**– వారాంతపు రజనీ, వరంగల్**

**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రా లలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకు లకు ధన్యావాదా లు. ప్రధానంగా థియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.

**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరం దిస్తున్న ప్రోత్సాహం బాగుం ది. . రచిత కథనాన్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచ నలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు


**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

## క్రొత్త చరిత్ర లిఖించు




పాతవిషయాలు మరిచిపోయి
క్రొత్త మజిలీ చేరుకోవాలి
క్రొత్త సంవత్సరం ఆరంభం అయింది
క్రొత్త చరిత్ర లిఖించాలి
పరిస్థితుల నుంచి ఒక మెట్టు ఎక్కాలి
నిర్భయంగా భవిష్యత్తులో
అడుగు పెట్టాలి
క్రొత్త సంవత్సరాన్ని
సంతోషంగా స్వాగతించు
పెదవులపై చిరునవ్వు చెరిగిపోనివ్వకు
క్రొత్త సంవత్సరారంభం కొరకు
క్రొత్త గీతాన్ని లిఖించు
క్రొత్త గీతాన్ని ఆలంపించు
మట్టితో కట్టిన గృహంలో
నివసించావు
క్రొత్త సంవత్సరంలో మనుషుల
హృదయంలో నివసించు
కొన్ని విషయాలు విను
కొన్ని విషయాలు వినిపించు
ఆరంభం అంతానికి చేరుకోవడమే
క్రొత్త సంవత్సరం
సూర్యుడు ఉదయించి ప్రకాశించి
నెమ్మదిగా పశ్చిమాద్రి చేరుకోవడమే
క్రొత్త సంవత్సరం
పూలు వికసించి పరిమళించి
వాడిపోవడమే క్రొత్త సంవత్సరం
పాత సంవత్సరానికి చెందిన
వేదన మరచి
సుఖాన్ని వెదకడం
నూతన సంవత్సరం
మనసులో ఉన్న ద్వేషాన్ని విడిచిపెట్టి
ప్రేమను పంచడం క్రొత్త సంవత్సరం
మాటల్లో తేనె నింపుతూఉండు
విషాన్ని వెదజల్లకు
కొత్త సంవత్సరంలో
క్రొత్త సంకల్పం కావాలి
మనం ముందుకు సాగిపోవాలి
కష్టంలో ఉన్నవారి కన్నీరు తుడువు
క్రొత్త సంవత్సరాన్ని సేవాభావం
నింపు
నీ పేరు సువర్ణ అక్షరాలతో లిఖించు
జీవితం సార్ధకం చేసుకో

**అరుణ డేనియల్**
**9000606889**



సూర్య బుడత

బాలల కథ

# పట్టుదల

రాజాపురం గ్రామానికి చెందిన రమ నాలుగవ తరగతి పూర్తయిన విద్యార్థిని. ఆమె తల్లిదండ్రులు, ఆ అమ్మాయి బాగా చదువుకోవాలని ఆశతో ఒక గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రాయించారు. ఆమె అందులో మంచి మార్కులు  సాధించి సీటు సంపాదించింది. కొన్ని రోజుల వరకు రమ అక్కడ బాగానే చదువుకుంటున్నప్పటికీ అక్కడి వాతావరణ పరిస్థితులు అనుకూలించక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై దిగులుతో గురుకులంలో సరిగ్గా ఆహారం తినకపోవడంతో కొంచెం బలహీనంగా తయారై ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడింది. అయినప్పటికీ తల్లిదండ్రులు,  ఉపాధ్యాయుల చొరవతో రెండేళ్ళు అక్కడే చదివి ఆరవ తరగతి పూర్తిచేసిన రమ గురుకులం నుండి బదిలీ సర్టిఫికెట్ తీసుకొని తిరిగి సొంతూరుకు వచ్చింది.


తదుపరి రమ వారి స్వగ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతిలో ప్రవేశం పొంది చదువుకోవడం ప్రారంభించింది. ఆమెకు కొంచెం అలకతోపాటు మొండితనం ఎక్కువ. చదువులో తెలివైనదైనప్పటికీ ఉపాధ్యాయులు ఏ విషయంలోనైనా మందలిస్తే కోపంతో అలిగేది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చనువుతో ఎన్నిసార్లు బుజ్జగించి అలా చేయగూడదని చెప్పినా ఆమె పద్ధతిలో మార్పు రాకపోవడం వలన ఆమె తల్లిదండ్రులు చాలా బాధపడేవారు. కానీ తరగతిలో రమ అందరికంటే బాగా చదువుతూ, ఎప్పుడూ మంచి మార్కులు సాధిస్తూ ముందుకు వెళ్తున్నది. కోపంతో అలకవహించే స్వభావమైనప్పటికీ, చదువులో తెలివైనదైనందున ఉపాధ్యాయులందరూ ఆమెను బాగా ప్రోత్సహించేవారు. రమకు నచ్చచెప్పుతూ క్రమంగా ఆమె లోపల మార్పు తీసుకురావాలని, చిన్నతనం వలన పిల్లల్లో అలకలు, కినుకలు  సహజమంటూ, ఆమె విషయంలో బెంగపడవలసిన అవసరంలేదని తల్లిదండ్రులకు కూడా వారు నచ్చచెప్పేవారు. ఎనిమిది, తొమ్మిదో తరగతులలో మరింత శ్రద్ధతో చదివి గుర్తింపు తెచ్చుకున్న రమ ఆలోచన విధానంలోనూ, ఉపాధ్యాయులతో ప్రవర్తనలోనూ చాలా మార్పు వచ్చింది. చూస్తుండగానే పదవ తరగతికి వచ్చిన ఆమె కోపం, అలకలకు మెల్లమెల్లగా దూరమైంది. ఇప్పటివరకూ పాఠశాలలో తానలా ప్రవర్తించినందుకు తనలో తానే సిగ్గుపడేది. ఇప్పుడు రమ పదవ తరగతి విద్యార్థినిగా హుందాగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులతో కలివిడిగా ఉంటూ  ఉపాధ్యాయులతో తెలియని విషయాలు చర్చించి తెలుసుకుంటూ చదువును కొనసాగిస్తున్నది. ఈలోగా పదవతరగతి పరీక్షల సమయం రావడంతో పరీక్షలు బాగా రాసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలైంది. పాఠశాల విద్యార్థులందరిలో ప్రథమురాలిగా నిలిచిన రమ ట్రిపుల్ ఐటీలో సీటు సాధించి అందరితో శభాష్




అనిపించుకున్నది. రమ గురించి దిగులుపడిన తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు ఆమె సాధించిన ఫలితానికి ఆనందించారు. ఇటు పాఠశాల ఉపాధ్యాయులు కూడా రమను అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేశారు.


ఒక రోజు పాఠశాల ప్రార్థనా సమావేశం ముగుస్తున్న సందర్భంలో, తల్లిదండ్రులతో పాటు పాఠశాలకు వచ్చిన రమ తనకు ట్రిపుల్ ఐటీ సీటు వచ్చిన సందర్భంగా ఉపాధ్యాయులందరినీ సన్మానించాలను కుంటున్నానని ప్రధానోపాధ్యాయుడికి తెలిపింది. ఆయన అనుమతి తీసుకుని అదే సమావేశ వేదికపై పిల్లలందరి చప్పట్ల మధ్య ఉపాధ్యాయులందరికీ పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరిస్తూ, నమస్కరించి తన కృతజ్ఞతను చాటింది. పాఠశాలలో ఉపాధ్యాయులు ఏ చిన్న విషయంలో తనను మందలించినా అలిగి కినుక వహించే దానినని, తదుపరి తన తప్పును తెలుసుకొని చదువు కొనసాగించానని, అప్పుడు ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు సలహాలే తనకు దీవెనలై  తానీ పాఠశాలలో ప్రథమ శ్రేణిలో నిలిచి, ట్రిపుల్ ఐటీలో సీటు సాధించగలిగానని తెలిపింది. తనలాగే తోటి విద్యార్థులంతా ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ, బాగా చదువుకొని, ఉన్నత స్థితికి ఎదగి తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు మంచిపేరు తేవాలని కోరింది. అలకలు, కినుకలతో చదువును కొనసాగించిన అమ్మాయి రమ పాఠశాల గర్వించదగ్గ స్థాయికి ఎదగడంతో ఉపాధ్యాయులు కూడా ఎంతో సంబరపడి, ప్రశంసలతో దీవించారు...

**నాగరాజు కామర్సు, (92480 93580)**




Answer: SPACE







## ఈవారం కథ

# దేశమంటే....

నాకు డబ్బు కోసం అత్యవసర పరిస్థితి వచ్చింది.ఎవరినీ అడిగే అవకాశం లేదు.అంత పెద్ద మొత్తం లో వెంటనే ఇవ్వగలిగే వాళ్లూ ఎవరూ లేరు.ఇక మిగిలింది ఒకటే..ఆ పొలం అమ్మడం.అదైనా వెంటనే అమ్ముడవుతుందన్న గ్యారంటీ లేదు.అయినా ఆ ఆప్షన్ ఒకటే మిగిలింది.అది కొనడానికి పడ్డ కష్టం,వదులుకున్న స్నేహం అన్నీ గుర్తుకు వచ్చాయి.అది ఐదేళ్ల క్రిందటి మాట.

*** ***

మా ఆవిడని ‘ బంగారం ‘ అని ముద్దుగా పిలుస్తాను కానీ బంగారం లక్షణాలు ఏమీ లేవు.వజ్రం అంటే సరిపోతుంది.కఠినం. ఆలోచన,మాటల్లో కుండలెన్నో బద్దలవుతుంటాయి.

పోనీ తనకు అందరిలా బంగారం అంటే ఇష్టమా అంటే అదీ కాదు..తనకి అది మట్టి తర్వాతే.ఎంత ఇష్టమంటే అన్నప్రాసన రోజు నా కొడుకు దగ్గరున్న పుస్తకం,పలక, నగా అన్నీ వదిలి,కొంచెం దూరంలో ఉన్న మట్టి ముద్ద దగ్గరకు పాక్కుంటూ పోయి పట్టుకున్నప్పుడు తను ఎగిరి గంతేసింది.’ పోనీ లెండి,వీడైనా కొంచెం భూమి సంపాదిస్తాడు.మీలాగా కాదు ‘ అంటూ.

ఎవరైనా చదువులు చదివి ఉద్యోగం వెలగబెడితే బాగుణ్ణు అనుకుంటారు కానీ ఇలా కూడా అనుకుంటారా అని వచ్చిన వాళ్ళు ముక్కున వేలేసుకున్నారు.

పెళ్లి అయిన పదేళ్ళూ ఒకటే పోరు..’ ఒక ఎకరం పొలం ఎక్కడైనా కొనొచ్చు కదా! చక్కగా కాయగూరలైనా సాగు చేయొచ్చు. ఎప్పుడూ పెళ్ళాం మాట పట్టదు మీకు ‘ అంటూ.

నాకు మాత్రం ఆ కోరిక తీర్చాలని ఉండదా! కానీ సంపాదన ఆస్తులు కొనేటంత ఎక్కడ? ఎప్పుడిది అప్పుడే. మళ్లీ నెల జీతం కోసం ఎదురు చూపే. ఒక సారి విసిగిపోయి అన్నాను “ నీకెందుకంత పొలం పిచ్చి? ఉన్నా అందులో దిగి వ్యవసాయం చెయ్యగలవా?”

‘చెయ్యలేకపోవచ్చు.కానీ స్వంత భూమి అంటే అది మన అస్తిత్వం. చిరునామా.మన పొలంలో మనం నాటిన మొక్కలు పెరిగి మనకు తిండిలో సాయ పడడం అంటే…మీ కర్థం కాదు లెండి.”

“ నీకు మనుషులు కన్నా మట్టి ఎక్కువైపోయింది.ఏం చేస్తాం.అసలు ‘దేశమంటే మట్టికాదోయి ‘ పాఠం చిన్నప్పుడు చదివావా?”

“ ఏడ్చినట్టుంది.దేశమంటే మట్టే. మనుషులు ఆ తర్వాతే.అటు హిమాలయాలు,ఇటు హిందూ మహా సముద్రం ఉంటేనే భారత దేశం అంటారు.కానీ మీరంతా కట్టకట్టుకొని వెళ్లి ఎడారిలో కూర్చుంటే ఆ నేల ను దేశం అనరు.అర్థమైందా?” తిరిగి రిటార్డ్ ఇచ్చింది.

చివరకి నాకే అనిపించింది.అప్పు చేసైనా ఎక్కడో ఒక చిన్న పొలం కొనిస్తే తన కల తీరుతుంది కదా అని.జీతం,పొదుపు, మిగులూ, తగులూ అన్నీ కలిపితే ఒక అమౌంట్ వరకూ భరోసా దొరికింది. అక్కడి నుంచీ వేటలో పడ్డాను.అన్నీ కుదిరి పొలం దొరకడం ఎంత కష్టమో అర్థమైంది. భూమి దొరికితే,దాని ధర ఆకాశం లో ఉండేది.చవక ధర అనిపిస్తే,దాని పత్రాలు సందేహాస్పదంగా ఉండేవి.




మా చిన్ననాటి మిత్రుడు భూముల రిజిస్ట్రేషన్ అవీ చూస్తుంటాడు. ఎక్కడైనా ఉంటే చూడమన్నాను.పాపం.అతనికి అదొక్కటే చాలా కష్టమై పోయింది.కళ్ల ముందే వందలాది అమ్మకాలు, కొనుగోళ్లు సాగుతున్నా నాకోసం చూడడం కష్టమైపోడానికి కారణం నా దగ్గర కమిషన్ తీసుకోడం కుదరదని కావొచ్చు.మా బంధువుల చెవిలో వేశాను. విచిత్రంగా వాళ్ల కోసమైతే దొరుకుతుండేవి గానీ మా వరకూ వచ్చేటప్పటికి ‘ ఇప్పుడెవరూ అమ్మడం లేదు’ అనే వారు. ఆప్యాయతలు ఒలికిస్తూ చెప్పినా వెనక అసూయ కనబడుతుండేది.ఎవరు బాగుపడినా ఫరవాలేదు కానీ తెలిసిన వారు బాగుపడితే మనసుకెంత కష్టమో!

అలా ప్రయత్నం మీద ప్రయత్నం చెయ్యగా ఒక పొలం అమ్మకానికి వచ్చింది. వాళ్ళకేదో అవసరం పడి రీజనబుల్ రేటు కే మాట్లాడుకు న్నాం. డబ్బు రెడీ చేసుకున్నాను. ఇంక కొందామనుకునే లోగా మిత్రుడు సుబ్బారావు ఫోన్ చేశాడు.

“ ఒరేయ్.మా మిసెస్ కి ఎమర్జెన్సీ ఆపరేషన్.డబ్బులు సర్దుబాటు అవ్వడం లేదు.ఏమైనా చూడగలవా?”

“ అయ్యో, సారీ రా.లేవు గానీ

ప్రయత్నిస్తాను. మళ్లీ రేపు మాట్లాడదాం.ఈలోగా నువ్వు కూడా అన్ని రకాలుగా ట్రై చెయ్యి. డోంట్ వర్రీ.”

అన్నానే కానీ గిల్టీ గా ఉంది.పొలం కోసం దాచిన డబ్బులున్నాయి కదా.

తర్వాత రోజు మొహం చాటేసి తిరిగాను.రెండ్రోజుల్లో పొలం కొన్నాను. సుబ్బారావు మిసెస్ పరిస్థితి ఎలా ఉందో కూడా కనుక్కోలేదు.ధైర్యం చాలక.

*** ****

ఈ ఐదేళ్ళలో ఇంటి కన్నా పొలం పదిలం అయింది.వ్యవసాయం లో ఆనందం నాకూ అనుభవమైంది. శ్రీమతి కి ఎటూ ఇష్టమైన వ్యాపకమే.ఆమెను ఉత్తమ మహిళారైతు గా గుర్తిస్తూ ఎవరైనా బహుమతి ప్రకటించినా ఆశ్చర్యం లేదు.ఆనందం,తృప్తి,లాభం తెస్తూ ఆమెకి ఎంతో ఇష్టమైన ఆ పొలాన్ని నేడు అమ్మక తప్పకపోవడం బాధ గానే ఉంది.కానీ వేరే దారి లేదు కదా! అదే మాట ఆమెతో అన్నాను.

“రేపు చూద్దాం లెండి.ప్రస్తుతానికి ప్రశాంతం గా పడుకోండి “అంది.

*** ****

ఉదయాన్నే సుబ్బారావు కొడుకు వచ్చాడు.పిచ్చాపాటీ అయ్యాక ‘ నాన్న గారు మీకు డబ్బు అవసరమని,ఇచ్చి రమ్మని ఇవి పంపారు.తను రావాల్సింది కానీ ముంబై లో ఉన్నారు. అర్జంట్ అంటే వచ్చాను’ అంటూ బ్యాగ్ ఇచ్చాడు.

నాకు అయోమయంగా ఉంది.పైగా సుబ్బారావు పట్ల సమయానికి ఆదుకోలేక పోయానన్న బాధ కూడా ఉంది.

‘ ఎలా తెలిసింది? ‘ అంటూ గొణిగాను.

“ మీరు చెప్పక పోయినా ఆంటీ చెప్పారు.అయినా మీరు చేసిన మేలు ఎప్పటికీ మర్చిపోరు.అమ్మానాన్న మిమ్మల్ని ఎప్పుడూ తలుస్తారు.ఆ రోజు మీరు ఆ సాయం చెయ్యకుంటే అమ్మ ప్రాణమే కాదు కుటుంబమే తుడుచుకు పోయేది. అంటుంటారు.”

నా అయోమయం మరింత పెరిగింది.ఆ అబ్బాయి వెళ్ళాక మా ఆవిడ చెప్పింది.

“ మనం పొలం కొంటున్న టైమ్ లో సుబ్బారావు వచ్చారు..మీ ఫోన్ కలవడం లేదు.మీతో ఆల్రెడీ చెప్పారని.. వాళ్ల మిసెస్ ఆపరేషన్ గురించి. నాకు అర్థమైంది.మీరు కావాలనే ఆయన్నుండి తప్పించుకు తిరుగుతున్నట్లు.అందుకనే నా నగలమ్మి డబ్బులు సర్దుబాటు చేశాను.తర్వాత తీర్చేశారు.”

‘ హమ్మయ్య’ గుండె భారం దిగింది.

“మరి నాతో చెప్పలేదేం?”

“ చెప్పినా మీరు కాదనే వారా? అయినా నా నగల గురించి కూడా మీకు చెప్పాలా?”

“ సరే గానీ. ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా అలా ఎలా ఇచ్చేసావ్. శుక్రవారం,లక్ష్మివారం సెంటిమెంట్ అంటూ రూపాయి కూడా ఎవరికీ ఆ రోజు ఇవ్వవు కదా!”

“ నాకు బంగారం ఇష్టమే.అంత కన్నా ముఖ్యం మట్టి.. ప్రకృతి. వీటన్నింటి కంటే ఎక్కువ మనుషులు..వారి ప్రాణాలు.”

మా ఆవిడ మరింత అందంగా,హుందాగా కనబడింది.తను వజ్రం కాదు.బంగారమే. మేలిమి బంగారం.

‘దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్..ఇలాంటి మంచి ముత్యాలోయ్’ గురజాడ మాట ను సరిదిద్దుతూ బ్యాంక్ వైపు అడుగులేశాను.

సమాప్తం

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931.**

# పిల్లల ప్రపంచంలో విహరించాల్సిందే

%పిల్లలు పసిమి వర్ణపు మిసిమి రూపులు. వేవేల వర్ణాల కాంతులీనే ప్రేమానంద స్వరూపులు. పిల్లలు సున్నిత మనస్కులు. కల్లాకపటమెరుగని దయార్ద్ర హృదయులు. నవనీతం కన్నా మెత్తనైన మనసు గలవారు. పిల్లలు పాలుకారే పాలముంజెలు. తియ్యనైన చెరుకుగడలు. తేనెలూరే తెలుగు పలుకుబడులు. మిళమిళ మెరిసే మెరుపు తీగలు. తళతళ వెలిగే అందాల తారకలు. కళకళలాడే పూదోట వెన్నెల పరిమళాలు. అరుణారుణ కాంతిపుంజాలు వెదజల్లే రవిబింబాలు. గలగల పారే సెలయేటి ప్రవాహ సుడులు. ఉవ్వెత్తున ఎగసే సాగర అలల జడులు. ఘల్లు ఘల్లుమనే గజ్జెల సవ్వడులు. జల్లు జల్లుమని కురిసే వాన చినుకుల తళుకు బెళుకులు.

పిల్లల లోకం పిల్లలదే. ఆ లోకానికి అధిపతులు వాళ్లే. రాజూ–పేదా అనే బేధం లేకుండా అన్నీ తామై అనుభవిస్తూ పరవశించిపోతారు. వారి పసి మనస్సుల్లో ఎలాంటి అంతరాలు ఉండవు. ఎటువంటి మాయామర్మాలు లేకుండా వారి బుద్ధికి తోచిందే చేస్తారు. పిల్లలు పిడుగులు. పిల్లలు ఆటంబాంబులు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం మెండుగా ఉంటుంది. దేన్నైనా సాధించడానికి వెనుకాడరు. వారికి భయమూభీతి ఉండదు. ఒకవేళ ఎవరైనా వెనక్కి జంకితే, ఆ గుణం పెద్దల వల్లే సంక్రమించినట్లు. నిత్యమూ అదిగో బూచి, ఇదిగో బూచి అని పిల్లలను భయపెట్టడం వల్లనే అలా జరుగుతుందన్నమాట. పెద్దవాళ్ళను పిల్లలు అనుకరిస్తారు, అనుసరిస్తారు. అందువల్ల పెద్దలు పిల్లల ముందు హుందాగా ప్రవర్తించాలి. వారి మాటామంతీ, భాషావేషం అన్నీ ఆదర్శవంతంగా ఉండాలి. పిల్లలు తమ చుట్టూ ఉన్న అందరినీ ఆకర్షిస్తారు. అంతులేని అనుభూతులను పంచుతారు. ఇంకా అందరి మధ్య మానవ సంబంధాలను బలోపేతం చేస్తారు. తద్వారా మనిషి జీవనానికి బలమైన పునాదులు వేస్తారు.

పిల్లలకు స్వేచ్ఛ నివ్వాలి. వారిని బందీచేస్తే భావితరాన్ని నిర్బధించినట్లే. తద్వారా జాతి నిర్మాణం స్తంభించినట్లే.

పిల్లల ప్రపంచం చాలా పెద్దది. అందులోకి ఎవరు ప్రవేశించినా అంతా అరమరికలు లేని స్నేహసంబంధ దృశ్యాలే అగుపడతాయి. ఆ అపురూప దృశ్యాలను దగ్గరగా చూస్తూ, ఆ చల్లని అనురాగపు వెన్నెల జలపాతాల్లో మునిగి తేలుతూ మనం సేదతీరవచ్చు. ఒళ్ళంత తుళ్ళింతలై వారి ఆటాపాటల్లో ఆసాంతమూ మనం మమేకమవ్వవచ్చు. వారితో క్షణం తీరిక లేకుండా గడుపుతుంటే ఎవరికైనా బాల్యం గుర్తురాక మానదు.

పిల్లలు అల్లరి చేస్తారు. మాకివి కావాలని మారాం చేస్తారు. దానికి పెద్దలు బుదరిస్తారు, బుజ్జగిస్తారు. అంతే వెంటనే పిల్లలు పెద్దల మాయలో పడిపోతారు. తాము కోరుకున్నవి మరచిపోతారు. పిల్లలకు అల్లరే అందం. అల్లరి లేకపోతే వారు పిల్లలే కాదు. పిల్లలు పుట్టింది మొదలు తమ అల్లరి పనులతో తల్లిదండ్రులకు ఎన్నో మధురానుభూతులను పంచిపెడుతూ మురిపిస్తారు. అలనాడు ఇసుక తిన్న బాలకృష్ణుడు తన తల్లి యశోదమ్మకు పదునాలుగు భువనభాండాలు చూపిస్తూ, ఎన్నెన్ని తియ్యని అనుభవాలను మూటగట్టి ఇచ్చాడో కదా! అలా ఆ మహాతల్లి జీవితాన్ని ఎంతలా సార్ధకం చేశాడో కదా! అలానే తల్లిదండ్రులకు పిల్లలతో గడిపిన ప్రతి నిముషమూ విలువైనదే. అంతకన్నా ఇంకా సార్ధకం ఏముంటుంది? వారి ప్రేమహస్తాన్ని అందుకొని ముద్దాడిన ప్రతిక్షణమూ తీయనిదే. వారి పరిష్వంగపు స్పర్శలో ఉన్న సుఖాన్ని ఎవరైనా అనుభవించి తీరవలసిందే. అది అలౌకికమైనది. మాటల్లో వర్ణించలేనిది.

పిల్లల పకపకల కేరింతలతో ఇళ్ళంతా సందడే సందడి. పిల్లల వడివడి అడుగులు, బుడిబుడి నడకలతో ఇళ్ళంతా సంబరమే సంబరం. నట్టింట్లో ముద్దుముద్దుగా తాతా! అత్తా! అమ్మా! నాన్నా! అని పిలుస్తుంటే వినసొంపుగా, భళే సరదాగా ఉంటుంది. పలకాబలపం పట్టి వడివడిగా బడికి పోతుంటే భళే ముద్దొస్తారు పిల్లలు. బడిలోనే పిల్లలు చురుకుగా ఉంటారు. ముమ్మాటికీ ఎవరైనా వారి ఆటాపాటా ఆసక్తిగా తిలకించాల్సిందే. పిల్లలకు చిన్న చిన్న పదాలు, వాక్యాలతో గల బొమ్మల పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. చిన్నతనం నుంచే పుస్తక పఠనాన్ని పరిచయం చేయాలి. గేయాలు, కథలు గల బాల సాహిత్యాన్ని విరివిగా చదివే వెసులుబాటు కల్పించాలి. పిల్లలకు జ్ఞాపకశక్తి మెండు. టీచర్ చెప్పిన అభినయ గేయాలు వారి చిలిపి పలుకుల్లో వినాల్సిందే మరి. పిల్లల మేథోశక్తి, సృజనాత్మకత ముందర ఎంతటివారైనా బలాదూర్. పిల్లలకు సరైన అభ్యసనా ప్రక్రియలు కల్పిస్తూ, వారి అంతర్గత శక్తులను వెలికితీసే శిల్ప నైపుణ్యం గల గురువులు తారసపడాలేగానీ, ఎన్నెన్నో అద్భుతాలను సృష్టించవచ్చు.

“పిల్లలూ దేవుడూ చల్లనివారే–కల్లకపటమెరుగని కరుణామయులే” అని అంటారు ఆరుద్ర గారు. పిల్లలూ–దేవుడూ దగ్గరికి ఎవరైనా వెళ్లేటప్పుడు ఒట్టి చేతులతో వెళ్ళకూడదు అంటారు. పిల్లలకు ప్రేమతో మిఠాయిలు తీసుకెళ్తాం. తమ ఇంటికొచ్చిన పెద్దలు ఏం తెచ్చారో! అని పిల్లలు వాకబు చేయడం పరిపాటి. ‘పుష్పం పత్రం ఫలం తోయం’ అంటాడు గీతాచార్యుడు. ఇలా దేవుడికి కూడా మనం భక్తితోనే నైవేద్యం సమర్పించాలి. అందుకే పిల్లల్ని దేవుడు సరసున నిలబెడతారు ఈ కవి. దేవుడు లాగానే పిల్లలు కూడా తమ చల్లని చూపులతో కరుణామృత వర్షాన్ని కురిపిస్తారు. పిల్లలు పరమ పవిత్రులు. ఆ వయస్సులో వారికి ఎటువంటి కల్మషాలు అంటవు. దైవత్వం కలిగి ఉంటారు. అందుకే మనం పిల్లలతో కాలం గడిపితే దేవుడితో ఉన్నట్టే. ప్రపంచంలో పిల్లలంటే ఇష్టపడని వారు ఎవరూ ఉండరు. మనసున్న ప్రతి మనిషీ పిల్లలను ప్రేమాస్పదంగానే సాకుతారు. ఒకవేళ ఎవరైనా ఇష్టపడని వారుంటే వాళ్ళు మనుషులే కారు. అలాంటి వారు లోకంలో మరబొమ్మలుగా మాత్రమే చివరికి మిగులుతారు.

**పిల్లా తిరుపతిరావు7095184846**

సరికొత్త సీరియల్

# చాకిరేవు



(గతవారం తరువాయి).

12 జ్ఞ్గుండెలు అదిరేలా దగ్గుతోంది. ఫకీరప్ప ఏదో మందు ఇచ్చాడు కానీ నయం అవ్వలేదు. పులివెందుల పెద్ద ఆసుపత్రికి వెళ్లమని చెప్పాడు కానీ డబ్బు లేక వెళ్లలేదు.

***

ఇంటి ముందున్న చెట్టు ఆకులు కుప్పలు తెప్పలుగా రాలిపడ్డాయి. సుబ్బక్క వాటిని సేకరించి పొయ్యి అట్టించుకోడానికి మూట కట్టి పెట్టింది. చెట్టులోని ప్రతీది మనిషికి ఏదో విధంగా సహాయపడుతుంది.

పాపులమ్మ కూడా ఎండిపోయిన ఆకులా, చెట్టు నుండి తెగిన కొమ్మలా, నీరు లేని వట్టిపోయిన చెట్టులా. బాధ, దిగులు, భయం, అలజడి, గందరగోళం, ముందుకు కదలడానికి మార్గం కనపడకుండా చీకటిని ధరించినట్లు, ముఖానికి మసి అంటినట్లు.

నెలలు నిండడంతో పాపులమ్మ పనిలోకి వెళ్లలేదు. రెండు మూడు రోజుల్లో ప్రసవించే అవకాశం ఉందని ఫకీరప్ప చెప్పాడు. అన్నట్టుగానే పాపులమ్మకు నొప్పులు రావడం మొదలయ్యాయి.

ఫకీరప్ప సుఖంగా ప్రసవం చేశాడు. పాపులమ్మకు మరో ఆడబిడ్డ పుట్టింది. గౌరీ అని పేరు పెట్టారు. ప్రసవించిన రెండు రోజులకే పాపులమ్మకు విపరీతమైన జ్వరం కాసింది. శరీరం మొత్తం ఒకటే నొప్పులు. బిడ్డ పరిస్థితిని చూసి సుబ్బక్క తట్టుకోలేకపోయింది. గంగ నారాయణను చూసుకుంటే, సుబ్బక్క గౌరీని చూసుకుంది.

***

ఎన్నో అవమానాలు, అవహేళనలు చేసినా కొండారెడ్డికి పాపులమ్మ లొంగలేదు. ఆత్మాభిమానాన్ని చంపుకొని శరీరాన్ని కొండారెడ్డికి అప్పగించలేదు. ఎంతో ఇష్టంగా చూసుకునే పాపులమ్మను ఆదెన్న అర్థం చేసుకోలేకపోయాడు. నారాయణ తనకు పుట్టలేదనే నమ్మాడు, భార్యను ప్రేమగా చూసుకోకుండా దూరం పెట్టాడు.

అచ్చక్క ఇంటి నుండి వెళ్లిపోవడంతో తనతో పాటు వచ్చిన గాడిదెలు కూడా వెళ్లిపోయాయి. పాపులమ్మ, సుబ్బక్క ఇంటి పనుల్లో ఉండటంతో ఆదెన్న బిచ్చం అడగటానికి వెళ్లాడు.

బిచ్చం అడగటానికి వెళ్లడం నమూషీగా, అవమానంగా, అవహేళనగా భావించాడు. స్వామి ఇంటికి బట్టలు తెచ్చుకోడానికి వెళ్లినప్పుడు 'నీ భార్య లాంటిది నాకుంటే.. తన్ని తరిమేవాడిని, మళ్లీ ఆడపాప పుట్టిందంట కదా! నీకు పుట్టిన బిడ్డేనా లేదంటే ఎవరికైనా' అంటూ అనుమానంగా చూశాడు.

ఏం మాట్లాడాలో తెలియక తల దించుకొని వెనుతిరిగాడు. పెద్దకోటయ్య ఇంటికి వెళ్లినప్పుడు 'నువ్వే నాకు డబ్బు ఇవ్వాలిరా, మళ్లీ బిచ్చం అని వచ్చినావేంది? పాపులమ్మ ఎవరెవరితోనో పడుకొని పిల్లలను కంటూ ఉంటుంది. నువ్వేమో సద్దిబట్టలు ఉతుక్కుంటూ ఉండు' ఎగతాళిగా, ఎక్కిరింపుగా.

లోపలి నుండి వరలక్ష్మి ఏదో మూటకట్టి ఇచ్చింది. ఏమిటని పెద్దకోటయ్య అడగలేదు. ఆదెన్న చిన్న మూట తీసుకొని గుండెల నిండా బాధతో గుడిసెకు కదిలాడు.

ఇద్దరి పిల్లలను ఎవరితోనే కన్నా గుట్టుగా సంసారం ఎలా చేసుకోవాలో ఆదెన్న నుండే నేర్చుకోవాలని కొందరు, మొదటి బిడ్డ పుట్టింది ఆదెన్నకో కాదో ఎవరికి తెలుసని మరికొందరు, ఆదెన్న మగాడేనా? అని ఇంకొందరు అనుమానపడ్డారు.

ఆదెన్న వినలేకపోయాడు, వేముల ప్రజలు మాటలతో పొడిచారు, నీచంగా గుచ్చారు, గుండెల మీద తన్నారు, మగతనాన్ని శంకించారు. తట్టుకోలేకపోయాడు, వంకకు వెళ్లి ఒక్కడే ఏడ్చుకున్నాడు. గుడిసెకు వెళ్లకుండా వంకగడ్డ ఇసుకలోనే పడుకున్నాడు.

ఆకాశం చీలి మీద పడినట్టు, భూమి మింగేసినట్టు, సుడిగాలిలో కొట్టుకుపోయినట్టు, ఉప్పెన వచ్చి కనుమరుగు అయినట్టు అనిపించింది. దేన్నీ చూడలేకపోయాడు, మనుషులతో మాట్లాడటానికి భయపడ్డాడు. గుడిసెకు ఎప్పుడు వెళ్తున్నాడో ఎవరికీ తెలియదు. సమయానికి ఎందుకు రాలేదని ఎవరూ అడగలేదు. గంగే ఆదెన్నకు భోజనం పెట్టేది. ఎదిగిన బిడ్డకు పెళ్లి చేయ లేకపోతున్నానని కుమిలిపోయాడు.

వంకనీరు వచ్చినప్పటి నుండే తమ జీవితాల్లో చీకటి అలుముకుందని బాధపడ్డాడు. తండ్రి బాధను అర్థం చేసుకున్న గంగ బిచ్చం అడగటానికి తనే వెళ్లాలని అనుకుంది, పాపులమ్మ సమ్మతించింది. భర్త బిచ్చం అడగటానికి, సద్దిబట్టలు తీసుకురావడానికి వెళ్లడం పాపులమ్మకు ఇష్టం లేదు.

సుబ్బక్క ఆరోగ్యం అంతంత మాత్రమే కనుక తను కూడా వెళ్లలేకపోయింది. వేరే మార్గం, దిక్కులేక గంగే వెళ్ళాలనుకుంది. బిచ్చం అడగటానికి గంగను పంపడం ఆదెన్నకు ఇష్టం లేదు.

సద్దిబట్టలు తీసుకురావడానికి గంగ దళిత వీధులకు వెళ్లింది. చాలామంది ప్రేమగా పలకరించారు, ఇంట్లోకి పిలిచి తోచింది ఇచ్చారు. గంగ తన చిన్ననాటి స్నేహితుల ఇంటికి కూడా బిచ్చం అడగటానికి, సద్దిబట్టల కోసం వెళ్లింది. స్నేహితులు బాధపడ్డారు, ఎవరికీ గంగకు పట్టిన గతి పట్టకూడదనుకున్నారు. పెద్దకోటయ్య ఇంటికి వెళ్ళినప్పుడు వరలక్ష్మి కోటయ్యకు తెలియ కుండా డబ్బు ఇచ్చింది. ఏమైనా అవసరముంటే తప్పకుండా రమ్మనింది. ఎంత వద్దన్నా వినకుండా డబ్బు ఇవ్వడంతో గంగ కాదనలేకపోయింది. కొండారెడ్డి ఇంటికి వెళ్లడం గంగకు ఇష్టం లేదు, అయినా వెళ్ళింది. గంగను చూసి కొండారెడ్డి ఆశ్చర్యపోయాడు. పాపులమ్మ కూతురేనా అని కనుక్కోలేకపోయాడు.

'నువ్వు పాపులమ్మ కూతురు గంగ కదా!?' ఆశ్చర్యంగా, యావగా, కొవ్వు చూపులతో అడిగాడు.

'అవునయ్యా, సద్ది బట్టలిస్తే తీసుకువెళ్తాను' అమాయకంగా అడిగింది.

'లోపలికిరా ఇస్తానంటూ గంగను గదిలోకి తీసుకెళ్లాడు, మాయమాటలు చెప్పాడు, అసభ్యంగా ప్రవర్తించాడు.'

యద మీద చేతులేస్తే, కోపంగా పక్కకు నెట్టింది. వీపు నిమిరాడు, ముఖం మీద ఉమ్మింది. ఎంత పొగరే అంటూ గొంతు నులిమాడు. మంగమ్మ కొండారెడ్డి తల మీద పెద్ద కట్టెతో బాదింది. కొండారెడ్డి కోపంతో, ఆవేశంతో రగిలిపోతూ మంగమ్మ పొత్తికడుపు మీద తన్నాడు. ఒక్కసారిగా కుప్పకూలింది. గుండెల మీద కాళ్లతో తన్నాడు, గొంతు మీద కాలేసి తొక్కాడు. కొండారెడ్డిని పక్కకు తప్పించడానికి ప్రయత్నించి గంగ విఫలమయ్యింది. మంగమ్మను చితకబాదుతుంటే వెళ్లిపొమ్మని మంగమ్మ గంగకు సైగ చేసింది.

గంగ ఏడుస్తూ, భయపడుతూ, వణుకుతూ గది నుండి పరుగు పెట్టింది. మంగమ్మకు తీవ్రంగా గాయాలయ్యాయి. సావిత్రి మంగమ్మను పులివెందుల పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లింది.

కొండారెడ్డి ఇంట్లో జరిగిన విషయాన్ని సుబ్బక్కకు, పాపులమ్మకు గంగ చెప్పింది. పాపులమ్మకు ఎక్కడ లేని కోపం, ఆవేశం కలిగాయి. సుబ్బక్క చెప్తున్నా వినకుండా కొండారెడ్డి ఇంటికి వెళ్లింది.

కొండారెడ్డి అరుగు మీద కూర్చొని కన్నులు మూసుకొని ఉండగా 'నువ్వు మనిషి వేనారా?' గట్టిగా అడిచింది.

'ఏందే కొవ్వు పట్టిందా?' ఉగ్రంగా లేచాడు, కళ్ళు ఉరిమాడు.

'నన్ను బలవంతం చేస్తివి, నేను దక్కకపోవడంతో నా బిడ్డను కూడా బలవంతం చేస్తావా? నీ కంటే జంతువులే నయం కదరా, వావివరసలు లేని కుక్క' చెప్పు తీసుకొని మీదకు వెళ్లింది.

'రాయే.. రా.. నిన్ను చంపి, నీ బిడ్డను పెట్టుకుంటా' బరితెగించి మాట్లాడాడు. అంత లోనే వెనుక నుండి సుబ్బక్క వెళ్లింది. పాపులమ్మను పట్టుకొని వెనక్కి లాగింది. పాపులమ్మ రౌద్రనికి, ఆవేశానికి భయపడి కొండారెడ్డి ముందుకు కదలేకపోయాడు. సుబ్బక్క, పాపులమ్మ గట్టి గట్టిగా అరిచి వెళ్లిపోయారు.

అప్పటికే చుట్టుపక్కల వాళ్లు కొండారెడ్డిని తిట్టడం గమనించాడు. దాంతో తల ఎత్తుకోలేక పులివెందులలో ఉన్న వెంకట్ రెడ్డి ఇంటికి వెళ్లాడు. ఆసుపత్రిలో భార్య బతికే ఉందో లేదో చూడటానికి కూడా వెళ్లలేదు. పాపులమ్మ ఇంటి మీదకు రావడం వెంకట్ రెడ్డికి తెలియడంతో కోపంతో ఊగిపోయాడు. ఆవేశపడకు, సమయం కోసం ఎదురుచూద్దామని కొండారెడ్డి తమ్ముడిని సముదాయించాడు.

జరిగిన విషయం మొత్తం ఆదెన్నకు తెలిసి పాపులమ్మ మీద అరిచాడు. నువ్వు బరి తెగించావు కాబట్టే కొండారెడ్డి గంగతో అలా ప్రవర్తించాడని నిందించాడు. అందుకే నేను పెళ్లి చేసేద్దామని చెప్పాను. ఈ విషయాన్ని పల్లెలో బయటకు రాకుండా కొండారెడ్డి నిన్నే బలవంతం చేశాడని బయటకు చెప్పు, గంగ పేరు బయటకు రాకూడదు.

నువ్వంటే ఎలాగో చెడిపోయవు కాబట్టి ఎవరూ పెద్దగా పట్టించుకోరని అనే సరికి పాపులమ్మ మనసు విరిగిపోయింది. అప్పటికే జ్వరం కారణంగా శరీరం తన సోదీనంలో లేదు. గట్టి గట్టిగా కేకలు వేయడం వల్ల విపరీతమైన తల నొప్పి వచ్చింది.

ఆదెన్న గట్టి గట్టిగా అరిచి గుడిసె నుండిబయటకు వెళ్లిపోయాడు. గంగ ఏడుస్తూ ఒక మూలన కూర్చుంది. నారాయణ, గౌరీ ఆదమరిచి నిద్రపోయారు.

ఆదెన్న వంకగడ్డకు వెళ్లి మట్టిలో పొర్లాడు, నీటిలో మునిగాడు, ఉబ్బల మీద ఉన్న కుండలను పగలగొట్టాడు. పిచ్చిపట్టినవాడిలా అరిచాడు, బట్టలు చించుకొని ఏడ్చాడు, గుండె బాదుకుంటూ మట్టిని తల మీద పోసుకున్నాడు. చాకిరేవుబండకు తల బాదుకున్నాడు. ముక్కు, చెవులు, నోటి నుండి రక్తం. వంకలో నీరు కాకుండా ఆదెన్న రక్తం ప్రవహించింది. ఆకాశంలో చంద్రుడు లేడు, మొత్తం చీకటి, శూన్యం.

చాకిరేవుబండ మీద నెత్తి బాదుకొని బాదుకొని సొమ్మసిల్లి పడిపోయాడు. చాకిరేవు బండ మొత్తం రక్తమయమయ్యింది. ఆదెన్న తల చీలింది, నుదురు పగిలింది, కన్నులు చీలాయి, చెవులు అదిరాయి, ముక్కు చిట్లింది.

తెల్లవారింది!

దొడ్డికి వెళ్లిన చిన్నరంగయ్య గట్టిగా కేకలు వేస్తూ పల్లెలోకి వెళ్లాడు.

ఏమైందని ఎవరో అడిగారు. చిన్నరంగయ్య నోటి నుండి మాటలు రావడానికి ఇబ్బందిపడ్డాయి. వాక్యాన్ని పూరించలేక చాకిరేవు చాకిరేవు అంటూ అరిచాడు. సుమారుగా పదిమంది మగవాళ్లు వంకగడ్డకున్న చాకిరేవు వైపుకు వెళ్లారు.

చాకిరేవు బండ మీద ఏదో చనిపోయి ఉందని అర్థమయ్యింది. చాకిరేవు బండ చుట్టూ నాలుగు అడవి నక్కలు శవాన్ని పీక్కు తింటూ కనపడ్డాయి.

కట్టెలతో నక్కలను తరిమారు. నక్కలు ఆదెన్న శరీరం నుండి మాంసపు ముద్దలను పీక్కొని వెళ్లాయి. ఆదెన్న శరీరం పూర్తిగా లేదు, కొందరు భయపడ్డారు, మరికొందరు పరుగులు పెట్టారు.

సుబ్బక్క, గంగ, పాపులమ్మకు విషయం తెలిసింది. ముగ్గరూ పరిగెత్తుకుంటూ వంకగడ్డకు వెళ్లారు. మార్గ మధ్యలోనే ఆదెన్న శవాన్ని మూటలో చుట్టుకొని తీసుకురావడం గమనించారు. నా భర్తకు ఏమైంది? నా భర్తను చూపించండి అంటూ మూటను లాగింది. అందులో నుండి నక్కలు పీక్కు తిన్న తర్వాత మిగిలిన ఆదెన్న శవం కిందపడింది.

భయంతో గంగ స్పృహ తప్పి పడిపోయింది. పాపులమ్మ తల పగిలిపోయినట్టు అనిపించింది. సుబ్బక్క నిస్తేజంగా ఉండిపోయింది. శవాన్ని గుడిసె ముందున్న మంచం మీద ఉంచారు.

***

కొండారెడ్డి భార్య మంగమ్మ ప్రాణాలతో బయటపడింది. సావిత్రి, మంగమ్మ వేములకు వెళ్లారు. ఆదెన్న మరణించిన వార్త కొండారెడ్డికి తెలిసి ఒక పనైపోయిందనుకున్నాడు.

వెంకట్ రెడ్డి అమ్మాయిలను హైదరాబాద్ కి అమ్మడం మొదలు పెట్టాడు. ఒక్కో అమ్మాయిని అమ్మితే ఇరవై వేల నుండి ముప్పై వేల వరకు వస్తున్నాయి. దాంతో తన వ్యాపార సామ్రాజ్యాన్ని పెంచుకున్నాడు.

జుట్టు విరబూసుకొని ఆదెన్న శవం మీద పడి పాపులమ్మ ఏడ్చింది. తనను సమా లిం చడం ఎవరితరం అవ్వలేదు. పచ్చి బాలింతవు, పైగా జ్వరం వస్తోందని ఎంత చెప్పినా వినలేదు.

పాపులమ్మ పచ్చి మంచి నీళ్లు కూడా తాగలేదు. శవాన్ని అలానే ఉంచుకోకూడదని ఎవరో అన్నారు. శవానికి నీళ్లు పోసే అవకాశం లేకపోవడంతో తెల్లబట్టలో చుట్టారు. శవం మీద పూలు, బొరుగులు చల్లుతూ వంకగడ్డకున్న శవాల దిన్నెకు వెళ్లారు.

ఆదెన్నకు గంగే అంతిమ సంస్కారాలు చేసింది. చివరిసరిగా చూసుకోడానికి ఆదెన్న ముఖం లేదు. గుడిసెకు చేరుకున్న తర్వాత తల స్నానాలు చేసి ఇంట్లో దీపం వెలిగించారు. అప్పటికే చుట్టుపక్కల వాళ్లు పాపులమ్మ గుడిసెకు భోజనాలు పంపారు. అందరూ భోజనాలు చేసి వెళ్ళిపోయారు.

నారాయణ, గౌరీ బాగోగులను సుబ్బక్క, గంగే చూసుకున్నారు. మరుసటి రోజు పాపులమ్మను వంకగడ్డకు తీసుకెళ్లి గాజులు పగలగొట్టారు, బొట్టు చెరిపారు, తలలో పూలు తీసేశారు. తెల్లచీర కట్టుకోమన్నారు. ఇక నుండి పాపులమ్మ తెల్లచీర తప్ప మరేమీ కట్టుకోకూడదు.

భర్త చనిపోయిన స్త్రీలకు సమాజంలో విలువ ఉండదు. పండుగలకు, శుభకార్యాలకు పిలవరు. భర్త చనిపోయిన స్త్రీలు అశుభమని ఇప్పటికీ భావిస్తున్న వారిని ఏమనాలో! భారతీయ పల్లెల్లో ఇప్పటికీ భర్త చనిపోయిన స్త్రీలను ఇంటికే పరిమితం చేయడం, వాళ్ల జీవితాల్లో సుఖం, సంతోషం లేకుండా చేస్తూనే ఉన్నారు.

పాపులమ్మ తెల్లచీర కట్టుకొని గుడిసె నుండి నలభై రోజుల వరకు బయటకు రాకూడదు. పొరపాటున గుడిసె నుండి బయటకు వస్తే పల్లె నుండి తరిమేస్తారు. పాపులమ్మ మూలన కూర్చొని ఏడ్పు ఆపలేదు. ఏడ్చి ఏడ్చి తల భారంగా, నొప్పిగా అనిపించింది. ప్రసవించినప్పటి నుండి పాపులమ్మ ఆరోగ్యం సరిగా లేదు. తల నొప్పి, ఒళ్ళు నొప్పులు, జ్వరం, విపరీతమైన రక్తస్రావం అవుతూనే ఉంది. సూర్యుడు గుడిసెలోకి తొంగి చూడకముందే సుబ్బక్క నిద్ర లేచింది. పాపులమ్మను నిద్ర లేపడానికి వెళ్లి గుండెలు బాదుకుంటూ సొమ్మసిల్లి పడిపోయింది.

(మిగతా వచ్చేవారం)



జాని తక్కెడశిల
7259511956



# గుర్తింపు దక్కని తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు

# ఫాతిమా షేక్


**సావిత్రీబాయి పూలే కొత్తగా పరిచయం అక్కర్లేని పేరు. దేశంలోని ప్రముఖ సంఘ సంస్కర్తల్లో ఆమె ఒకరు. ఆధునిక భారతదేశంలో తొలి ఉపాధ్యాయినిగా పేరు గడించిన వనిత. ఆ మహనీయురాలి జయంతి రోజున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా నివాళులర్పిస్తాయి. అయితే, సావిత్రీబాయికి అండదండలు అందించిన ఫాతిమా షేక్ గురించి ఎక్కడా మనకు కానరాదు. 19వ శతాబ్దంలోనే బాలికల విద్య కోసం కృషిచేసి, ఆ ఉద్యమానికి పూర్తి మద్దతిచ్చిన ఫాతిమా షేక్ గురించి, ఆమె జయంతి సందర్భంగా తెలుసుకుందాం.**

**( షేక్ అబ్దుల్ హకీం జాని, 9949429827)**

ఆధునిక భారతదేశపు తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు. ఆడపిల్లలకు విద్యాబోధన చేసిన భారత విద్యా వైతాళికురాలు ఫాతిమా షేక్. అడుగడుగునా అవమానాలు ఎదురైనప్పటికీ బాలికలకు విద్య నేర్పడంలో తన జీవితాన్ని త్యాగం చేసిన మహిళామూర్తి ఫాతిమా షేక్. ఈమె 1831 జనవరి 9న ఉత్తరప్రదేశ్‌లో జన్మించారు. చేనేత వస్త్ర వ్యాపారం చేసే ఆ కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుండి పూణేలోని గంజిపేట్‌లో స్థిరపడ్డారు. ఫాతిమా షేక్ చిన్న తనంలోనే తల్లిదండ్రులను కోల్పోయారు. తన సోదరుడు ఉస్మాన్ షేక్ పర్యవేక్షణలో పెరిగి పెద్దయ్యారు. ఉత్తరప్రదేశ్ నుంచి వీరిద్దరూ పూణేలోని గంజి పేట్ ప్రాంతంలో నివాసమేర్పరచుకుని సమీపబంధువు మున్ని గఫార్ సంరక్షణలో పెరిగారు. శూద్రులు, అట్టడుగు వర్గాలవారంటూ ముద్రవేసి, మహిళలకు సైతం విద్యను అందుబాటులో లేకుండా చేసిన ఆ కాలంలో అందరికీ విద్యా అందుబాటులో రావాలని బాలికలకు విద్యాబోధన చేసిన ఆధుని భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే కాగా ఆధునిక భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్. సావిత్రీబాయి పూలే జనవరి 3న, ఫాతిమా షేక్ జనవరి 9న జన్మించారు. ఇద్దరూ ఆనాటి విపత్కర పరిస్థితులను, సామాజిక కట్టుబాట్లను ఎదిరించి బాలికలకు విద్యాబోదన చేసి అనేక కష్టానష్టాలను ఎదుర్కొన్నారు. అయితే సావిత్రీబాయి పూలేకు వచ్చినంత గురింపు ఫాతిమా షేక్‌కు రాలేదనే చెప్పాలి.

**పూలే దంపతులకు ఆశ్రయం**

పూలే దంపతులు బాలికలకు విద్యా బోధన చేస్తున్న కాలంలో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఈ విషయాన్ని వ్యతిరేకిస్తూ జ్యోతిరావ్ పూలే తండ్రి గోవిందరావు పూలేపై కొందరు ఒత్తిడి పెంచారు. సమాజ కట్టుబాట్లకు భయపడిన గోవిందరావు పూలే తన కుమారుడు జ్యోతీరావు పూలే, కోడలు సావిత్రీ బాయి పూలే లను ఇంటి నుండి బయటకు పంపించివేశారు. ఆ సమయంలో ఈ దంపతు లను ఫాతిమా షేక్ సమీప బంధువైన మున్ని గఫార్ బేగ్ సాయంతో పూణేలో ఉంటున్న ఫాతిమా షేక్, ఆమె సోదరుడు ఉస్మాన్ షేక్‌ల ఇంటికి తీసుకుని వెళ్ళి విషయాన్ని వివరించారు. దళితులు, బాలికలు, ఇతర కులాల వారికి విద్యాబోధన చేసినందుకు సావిత్రీబాయి పూలే దంపతులను ఊరి నుండి తరిమిన సంగతి తెలుసుకుని ఫాతిమా షేక్, ఆమె సోదరుడు ఉస్మాన్ షేక్ పూణేలోని తమ ఇంట ఆశ్రయం కల్పించారు. పూలే దంపతులు 1848లో పూణే నగరంలోని ఉస్మాన్ షేక్ నివాసం లో స్థాపించిన తొలి మహిళా పాఠశాలలో ఫాతిమా షేక్ తొలి విద్యార్థి. సావిత్రి బాయి పూలే కలను సాకారం చేసేందుకు నాడు ఉస్మాన్ షేక్ నివాసమే ఓ బడిగా మారింది. ఆ తర్వాత ఇద్దరూ కలిసి పూణె పరిసర ప్రాంతాల్లో పలు పాఠశాలలను, వసతి గృహాలను ప్రారంభించారు. సావిత్రి బాయితో కలిసి బలహీనవర్గాల విద్య కోసం సాగిన అక్షర ఉద్యమంలో ఫాతిమా షేక్ భాగస్వాములయ్యారు. అప్పటికే ఉర్దూ భాష నేర్చుకున్న ఫాతిమా షేక్ పూలే దంపతుల వద్ద మరాఠీ భాషను నేర్చుకున్నారు. అలా విద్యాభ్యాసం చేసి జ్యోతీరావ్ పూలే ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే, ఫాతిమా షేక్‌లు అహ్మద్ నగర్‌లోని మేడం సింధియా ఫెరారే మిషనరీ స్కూల్‌లో ఉపాధ్యాయ శిక్షణ తీసుకుని ప్రవేశ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అధికారిక ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యా వృత్తి విద్యా శిక్షణ పొందిన తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా ఫాతిమా షేక్ ప్రశంసలం దుకున్నారు. అనంతరం ఫాతిమా షేక్ అదే బాలికల పాఠశాలలో ఆడపిల్లలకు చదువు చెప్పడం ప్రారంభించారు. ఆరోజుల్లో ముస్లిం కుటుంబాల్లో కూడా నిరక్షరాస్యత ఎక్కువగా ఉండేది. సమాజంలో సాంఘిక సమానత్వ సాధన, స్త్రీ విద్యా వ్యాప్తి కోసం సావిత్రిబాయి పూలే చేస్తున్న కార్యక్రమాల్లో ఫాతిమా షేక్ కీలకపాత్ర పోషించారు. 1856 లో సావిత్రి బాయి అనారోగ్యం కారణంగా చాలా రోజులు పుట్టింట్లోనే గడిపారు.



**(మిగతా 8వ పేజీలో)**

( 7వ పేజీ తరువాయి)



ఆ సమయంలో పాఠశాలల నిర్వహణ బాధ్యతలను ఫాతిమానే చూసుకున్నారు. ఫూలే దంపతులు నిర్వహిస్తున్న ఐదు పాఠశాలల్లో ఫాతిమా షేక్ బాలికలకు విద్యను బోధించారు. 1851లో ముంబైలో ఫాతిమా షేక్ స్వంతంగా రెండు పాఠశాలలను స్థాపించి బాలికలతో పాటు దళిత పిల్లలకు కూడా విద్యాబోధన చేశారు. బాలికల విద్యా బోధనలో జీవితాంతం కృషి చేసిన ఫాతిమా షేక్ 1900 అక్టోబర్ 9న కన్ను మూశారు.

దాదాపు 170 సంవత్సరాల క్రితం బాలికలు, దళితులకు విద్యాబోధన చేసి అనేక భౌతిక దాడులను ఫాతిమా షేక్ ఎదుర్కొన్నారు. ఒక మహత్తర లక్ష్యాన్ని ఏర్పరచుకుని బాలికల విద్య కోసం తీవ్రస్థాయిలో కృషి చేసిన ఈమెను కొందరు ఆకతాయిలు అనేక పర్యాయాలు వేధింపులకు గురి చేశారు. అయినా సడలని ఆత్మవిశ్వాసంతో ఎన్నో ఎదురుదెబ్బలుతిని, సమస్యలకు ఎదురు నిలిచి, పోరాడి, మొక్కవోని ధైర్యంతో ముందుకు నడిచిన మహిళామణి ఫాతిమా షేక్. బాలికలకు విద్యనందించడంలో ఫాతిమా షేక్ చేసిన కృషి ఫూలే కృషికి తక్కువేం కాదు. ఇస్లాం బాలికల విద్యను నిషేధించలేదు.

అయితే ముస్లిం బాలికలకు ఆధునిక విద్యను పరిచయం చేసేందుకు ఆమె చేసిన ప్రయత్నాలు ఆ కాలంలో కొందరికి నచ్చలేదు.ఎన్నో కష్టాలను ఎదుర్కొని బాలికల విద్య కోసం కృషిచేసిన ఫాతిమా షేక్‌కు తగినంత గుర్తింపు రాలేదు. ఆమె గురించి రాయడానికి కొందరు చరిత్రకారులు ఇష్టపడలేదు. రచయితలూ ముందుకు రాలేదు. ఫాతిమా షేక్ గురించి ఎక్కువ సమాచారం అందుబాటులో లేదు. ఆ కారణంగా ఆమె చాలాకాలం పాటు గుర్తింపు పొందలేదు. అయితే 1856 అక్టోబర్ 10 న సావిత్రిబాయి తన భర్తకు రాసిన లేఖలో ఫాతిమా షేక్ గురించి రాసారు. ఫాతిమా చరిత్రకు ఈ లేఖే ప్రాణం పోసింది. నాటి నుండి అనేకమంది రచయితలు, చరిత్రకారులు ఫాతిమా షేక్ చరిత్రను అనేకమంది పుస్తక రూపంలో వెలుగులోకి తెచ్చారు. మహారాష్ట్రలోని ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఫాతిమా షేక్ గురించి పాఠ్యాంశంగా బోధిస్తున్నారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, యూట్యూబ్, ట్విట్టర్ వంటి వాటిల్లో ఇప్పుడిప్పుడే ఫాతిమా షేక్ గురించి ప్రచారం జరుగుతోంది. తద్వారా ప్రపంచానికి ఫాతిమా షేక్ గురించి తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8వ తరగతి




తెలుగు ఉపవాచకంలో ఫాతిమా షేక్ జీవిత చరిత్రను "తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు" శీర్షికన పాఠ్యగ్రంథంలో పొందుపరచటం విశేషం.

"చైతన్యమూర్తులు" శీర్షికతో ఐదుగురి గురించి పాఠ్యాంశాలు పొందుపరచగా ఈ జాబితాలో ఫాతిమా షేక్ నాల్గవ స్థానం పొందారు. నేడు అనేక భారతీయ భాషల్లో ఫాతిమా షేక్ జీవిత చరిత్ర పుస్తక రూపంలో వెలువడింది. కర్నూలులోని ఒక ఉర్దూ పాఠశాలలో ఫాతిమా షేక్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఫాతిమా షేక్‌కు చరిత్రలో జరిగిన అన్యాయాన్ని సరిచేయాలంటే రచయితలు, పాత్రికేయులు, చరిత్రకారులు ఇంకా కృషి చేయాల్సి ఉంది. మహిళలు ఇంటి నుండి బయటకు వెళ్లడం పెద్ద పాపం, నేరంగా భావించే ఆ కాలంలో, అనేక సంప్రదాయవాద, కులతత్వ, మతోన్మాద సంస్థలు, వ్యక్తుల బెదిరింపులను పట్టించుకోకుండా బాలికలకు విద్య బోధించడంలో ఫాతిమా షేక్ కీలకపాత్రను పోషించి నేటి తరం వారికి ఆదర్శంగా నిలిచారు. దేశం భవిష్యత్తు కోసం బాలికలకు విద్యా బోధన చేసి, దేశ నిర్మాణానికి గణనీయ–ంమైన కృషి చేసిన ఫాతిమా షేక్ వంటి సంఘ సంస్కర్తల గురించి నేటి తరానికి తెలియవలసిన అవసరం ఉంది.

---

## ఈవారం కథ

# ఒక్కరైన ఇద్దరు

"అసలు స్వేచ్ఛ కోరుకోవడం నా తప్పా?" అని మెల్లగా అంది సరయు. గది నిశ్శబ్దంగా ఉండటం వల్ల సూటిగా అతని చెవులను తాకింది ఆ మాటలు. కళ్ళను మెల్లగా తెరవగానే చీకటిగా ఉన్న గది సైతం చిరాకు పుట్టించే వెలుగుతో నిందినట్లుంది.

"నువ్వు స్వేచ్ఛ కోరుకోవడంలో తప్పులేదు, కానీ బాధ్యతల నుండి తప్పించుకోవడం తప్పు" అన్నాడు సురేష్.

"అసలు మన సమస్యకు పరిష్కారమే లేదా ?" అంది ఆమె అతని వైపు తిరిగి.

"అసలు మనకు సమస్యే లేదు, ఉందని భ్రమ పడుతున్నాం అంతే "అన్నాడు తనుకూడా ఆమె వైపు తిరిగి , ఇద్దరి మధ్య కాసంత మౌనం కాసేపు తాండవించింది.

*******

ఇద్దరికీ పెళ్ళి నాలుగు ఏండ్లు కావొస్తోంది. సరయు చదువుకున్న అమ్మాయి, చిన్నతనం నుండి తన సంపాదనతో తన కాళ్ళ మీద తాను నిలబడాలని కోరిక , పెండ్లి మాటలప్పుడే "ఇంట్లో అంతా సవ్యంగా ఉంటే నువ్వు జాబ్ చేయడానికి నాకు ఎలాంటి ఇబ్బందీ లేదు "అన్నాడు సురేష్.

పెండ్లి అయ్యాక సురేష్ ఉద్యోగానికి వెళ్ళి వస్తున్నాడు. తన సంపాదనతో జీవితం సాఫీగా సాగి పోతోంది. తమ జీవితంలోకి ఇంకో కొత్త వెలుగు వచ్చింది. తను వాళ్ళు కన్న కలలకు ప్రతిరూపం. తనకు రెండేళ్ల వయస్సు వచ్చేసరికి నేను జాబ్ చేయడానికి వెళ్తాను అంది సరయు.

ఇద్దరం సంపాదనకోసం తలోవైపు వెళ్తే తన ఆలనా పాలనా ఎవరు చూసుకుంటారు అన్నాడు సురేష్.

ఇక్కడే మొదలైంది మనసుల మధ్య అంతరం , అది అప్పుడప్పుడు మాటల యుద్ధం వరకు కూడా వెళ్తుంది.

ఇక్కడ ఉద్యోగం చేయడంలో తప్పేముంది అన్నది సరయు ఆలోచన, ఇప్పుడు ఉద్యోగం చేయాల్సిన అవసరం ఏముంది అని సురేష్ వాదన. ఇద్దరికీ నచ్చ జెప్పడానికి పెద్దలు కూడా దగ్గర లేరు.

*******

దసరా పండక్కి ఇద్దరూ పల్లెకు బయలు దేరారు. దారిలో ఎక్కడైనా తిందాంలే అని ఏం చేసుకోకుండానే సిద్ధమయ్యారు. ఉదయం టిఫిన్ కు వేళ అయ్యింది. ఇద్దరికీ ఆకలి మొదలైంది. దారిలో మంచి హొటల్ కనపడితే ఆపుదాం అనుకున్నారు. ఎంత దూరం వెళ్ళినా ఎక్కడా పెద్ద హొటల్ కానీ, డాబాలు కానీ కనపడలేదు.

కనుచూపు మేరలో ఒక పాక పై నుండి సన్నని పొగలు రావడం చూసారు. దగ్గరకు వెళ్లే కొద్దీ ఒక ఇడ్లీ పాత్ర ఒకటి బయట టేబుల్ పైన పెట్టి ఉంచారు. ఇక్కడే ఏదో ఒకటి కాస్త దొరికింది తిని వెళదాం , అనుకున్నారు. అక్కడ ఒక వృద్ధ దంపతులు వాళ్ళు ఉంటున్న పాకలోనే చిన్న టిఫిన్ కొట్టు పెట్టుకొన్నారు.

ఇద్దరు వాళ్లకు కావల్సింది అడిగారు , అక్కడున్న పెద్దమే తన భర్త ఎలా చెబితే అలానే చేస్తోంది. ఏమాత్రం ఆలస్యం అయినా ఆయన అరుపులు పక్క పాకకు వినపడుతున్నాయి.

కాసేపు ఇద్దరినీ గమనించిన వాళ్ళు మెల్లగా పెద్దామెను పిలిచి "మీ ఆయన మిమ్మల్ని అంతగా అరుస్తున్నా మీకు కోపం రావడం లేదా ?" అని అడిగారు.

ఒక చిన్న బోసి నవ్వు నవ్విన ఆమె " చూడు బాబు , ఇది సంసారం ఇక్కడ ఎవ్వరిది ఆధిక్యం ఉండదు, అలా ఉంటే అది సంసారం కాదు వ్యాపారం అవుతుంది. ఆయన ఏది చెప్పినా అది నా మంచికే, నేను ఏది చేసినా అది ఆయన ఆనందం కోసమే , ఇప్పుడు మీరు కేవలం ఆయన నన్ను అన్నదే చూసారు. నేను ఆయన్ను మాట్లాడటం చూడలేదు కదు....." అంది మళ్ళీ నవ్వి.

ఆమె నవ్వు వీరిద్దరి ముఖంపై చిరునవ్వు పూయించింది. ఇద్దరూ ఆ క్షణం నుండి సంసారంలోని మాధుర్యం అనుభవించడం మొదలుపెట్టారు. ఇద్దరు ఒక్కరుగా మారిపోయారు కూడా.....

**సింగంపల్లి శేష సాయి కుమార్**
**8639635907**

# తల్లిదండ్రులు- పిల్లల ఆర్థిక ప్రణాళిక సమతుల్యం

అనూప్ సేథ్, చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్, ఎడెల్వీస్ లైఫ్ ఇన్సూరెన్స్

40లలో నా జీవిత ప్రయాణము అనేక మెలికలు మరియు మలుపుతో సాగింది. నా కెరీర్, వ్యక్తిగత లక్ష్యాలు మరియు కుటుంబము %-% అన్నీ క్రమబద్ధంగా ఉన్నాయని నేను అనుకునేంతలో కొత్త సవాళ్ళు ఎదురయ్యేవి. నా పిల్లలు మరియు వృద్ధులవుతున్న నా తల్లిదండ్రులకు ఒక సురక్షితమైన భవిష్యత్తును నిర్ధారించడం వీటిన్నటిలోకి చాలా పెద్దది.

వృద్ధులవుతున్న తల్లిదండ్రుల సహకరించడం మరియు పెరుగుతున్న పిల్లల డిమాండ్స్ మధ్య నలిగిపోయే ఈ 'శాండ్విచ్ జనరేషన్' లో చాలామందికి ఇది తెలిసిన సత్యం. ఈ వాస్తవంలో జీవిస్తూ, ఇది అంత సులభమైనది కాదని నేను చెప్పగలను. మన పొదుపులను మించిపోయే ప్రమాదం అతి పెద్ద ఆందోళన. స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక బాధ్యతలను సమతుల్యం చేసుకుంటూ పెరుగుతున్న జీవన ఖర్చులను ఎదుర్కోవాలి, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో. ఈ సమతుల్యం చేయడం అనే చర్యకు కేవలం పెట్టుబడులే కాకుండా అంతకుమించిన సమగ్ర ప్రణాళిక అవసరం ఉంటుంది.

**మీ ఆర్థిక సంతులనాన్ని కనుగొనండి :** ఈ సంతులనములో మీకు మార్గదర్శకంగా ఉండే ఒక హేతుబద్ధమైన వ్యూహము ఇక్కడ ఇవ్వబడింది:

**ఫ్యామిలీ-ఫస్ట్ ఫండింగ్:** ఇతర ఖర్చుల కంటే ముందు మీ కుటుంబ అవసరాల కోసం మీ ఆదాయములో కొంత భాగాన్ని పక్కన పెట్టడానికి ప్రాధాన్యత ఇవ్వండి. అంటే మీ ఆర్థిక ప్రణాళికలో మొదటి చర్యగా ఆవశ్యక కుటుంబ-సంబంధ ఆర్థిక లక్ష్యాల కొరకు నిధులు కేటాయించడం, ఉదా- తల్లిదండ్రుల ఆరోగ్యసంరక్షణకు మరియు పిల్లల చదువు కోసం.

**ఇన్‌కమ్ స్ట్రీమ్:** అదనపు ఆర్థిక భద్రతను అందించుటకు, ఆస్తిపై అద్దెలు లేదా ఇతర వ్యాపారాల వంటి అదనపు ఆదాయ వనరులను వృద్ధి చేసుకోండి. దీనిని భవిష్యత్ అవసరాలు లేదా అనుకోని ఖర్చుల కొరకు కేటాయించవచ్చు. ఇది మీరు మీ బాధ్యతలను నిర్వహించుటలో సహాయపడుతుంది.

**నావిగేట్ ఇన్వెస్ట్మెంట్స్:** వివిధ ఆర్థిక లక్ష్యాలను నెరవేర్చుకొనుటకు మీ పెట్టుబడులను ఈక్విటీలు, డెట్ మరియు రక్షణ ఉత్పత్తులలో విభజించండి. దీని వలన మీరు మీ డబ్బును అంతటిని ఒకేచోట పెట్టుబడి పెట్టకుండా మరియు రిస్కులను నిర్వహించుకుంటూ రిటర్న్స్ ఆప్టిమైజ్ చేయగలుగుతారు డెయిలీ రివ్యూ: కొత్తగా ఏర్పడే అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఎప్పటికప్పుడు అంచనావేసుకోండి మరియు మీ ఆర్థిక వ్యూహాన్ని సరిచేయండి. జీవితం అనూహ్యమైనది మరియు ఒక ఫ్లెక్సిబుల్ ప్లాన్ మీ ఆర్థిక లక్ష్యాలు పట్టాలు తప్పకుండా మార్పులకు అనుగుణంగా ఉండేందుకు సహాయపడుతుంది.

**వృద్ధులవుతున్న మీ తల్లిదండ్రులకు సహకారం అందించేందుకు కొన్ని ఆవశ్యకతలు:** స్థిరమైన ఆదాయాలపై జీవించే మన రిటైర్డ్ తల్లిదండ్రుల కొరకు, ఆర్థిక సహకారము కీలకం కావచ్చు. జాగ్రత్తగా ప్రణాళిక చేయకపోతే పెరిగే ఖర్చులు, ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, వలన మన పొదుపులు తొందరగా ఖర్చైపోవచ్చు. పరిగణించవలసిన కొన్ని వ్యూహాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి:

**తల్లిదండ్రుల కొరకు స్థిరమైన ఆదాయాన్ని సృష్టించడము:** ఈ ఉత్పత్తులు నమ్మకమైన ఆదాయాన్ని అందిస్తాయి, తద్వారా మీ తల్లిదండ్రులు వారి పొదుపులను ఖర్చుచేయకుండా తమ రోజువారి ఖర్చులను నిర్వహించుకోగలుగుతారు. ముఖ్యంగా ఆన్యుయిటీలు జీవితకాలానికి గారెంటీడ్ ఆదాయాన్ని అందిస్తాయి. ఇది రిటైర్మెంట్ సమయములో అమూల్యమైనది.

**పెరుగుతున్న ఆరోగ్య వ్యయాలను కవర్ చేయడము:** ఆరోగ్యసంరక్షణ ఖర్చుల భారం ప్రముఖంగా ఉండవచ్చు. క్లిష్టమైన అనారోగ్యాలను కవర్ చేసే అనుకూలంగా ఉండే బీమా ప్లాన్స్ మీ తల్లిదండ్రుల పొదుపులను రక్షించడానికి మరియు అవసరమైనప్పుడు వారికి నాణ్యమైన సంరక్షణ అందుతుందని నిర్ధారించడము అవసరము.

**సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్స్:** ప్రధానమంత్రి వయ వందన యోజన వంటి ప్రభుత్వ పథకాలు స్థిరమైన ఆదాయాన్ని అందించగలవు. అదనంగా, క్రమబద్ధమైన రిటర్న్స్ అందించే తక్కువ-నుండి మీడియం- రిస్క్ మ్యూచువల్ ఫండ్స్ లేదా ఈక్విటి ఇన్వెస్ట్మెంట్స్ స్థిరత్వము మరియు అభివృద్ధిని నిర్ధారించుటకు ఒక డైవర్సిఫైడ్ వ్యూహములో భాగం కావచ్చు.

**మీ పిల్లల భవిష్యత్తు కొరకు సిద్ధం చేయడం :** ఈనాటి ప్రపంచములో, చాలామంది పిల్లలు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలని కోరుకుంటున్నారు. ట్యూషన్ మరియు జీవన ఖర్చులను కవర్ చేయటానికి ప్రారంభ మరియు గణనీయమైన పెట్టుబడి అవసరం. ఇక్కడ కొన్ని వ్యూహాలు ఇవ్వబడ్డాయి:

**లక్ష్యము ఆధారిత పెట్టుబడి:**మీ దీర్ఘకాలిక-స్వల్పకాలిక లక్ష్యాల కొరకు %ూ×ూ%లలో క్రమం తప్పకుండా చిన్న మొత్తాలలో పెట్టుబడి పెట్టవచ్చు. ఇవి కాలక్రమేణా గణనీయమైన కార్పస్ ఏర్పరుస్తాయి. మీరు ఎంత తొందరగా ప్రారంభిస్తే, కాంపౌండింగ్ వలన మీరు అంత ప్రయోజనం పొందవచ్చు. ఈ ప్లాన్స్ విద్యాభ్యాసము కొరకు నిధులను సమకూర్చుటకు రూపొందించబడ్డాయి మరియు గారెంటీడ్ రిటర్న్స్ లేదా బీమా కవరేజ్ వంటి అదనపు ప్రయోజనాలతో వస్తాయి. తద్వారా అనుకోని సంఘటనలకు



సంబంధం లేకుండా మీ బిడ్డ విద్యాభ్యాసము సురక్షితం అవుతుంది.

గారెంటీడ్ ఇన్సూరెన్స్ సేవింగ్ ప్లాన్స్: ఈ ప్లాన్స్ అధిక వడ్డీ రేట్లలో లాక్ చేస్తూ మరియు విద్యాభ్యాసము లేదా ఒక వ్యాపారాన్ని ప్రారంభించడం వంటి మైల్ స్టోన్స్ కొరకు నిధులను సురక్షితం చేస్తూ బీమాను పొదుపుతో కలుపుతాయి.

**చివరిగా, రిటైర్మెంట్ ను నిర్లక్ష్యం చేయకండి :** మీ తల్లిదండ్రులను మరియు పిల్లలను ఇద్దరికి జాగ్రత్తగా చూసుకోవడం కీలకమైనప్పటికీ, మీ స్వంత ఆర్థిక భవిష్యత్తును కూడా సురక్షితం చేసుకోవాలి. మీరు ఇప్పుడు వేసే పునాదులపైనే ఒకరోజు మీ రిటైర్మెంట్ ఆధారపడి ఉంటుంది. రిటైర్మెంట్ ప్లానింగ్ ను మీ వ్యూహాలలో చేర్చడం ద్వారా మీరు మీ పిల్లలపై ఆర్థిక భారం కాకుండా చూసుకోవచ్చు.

శాండ్విచ్ జనరేషన్ ను నావిగేట్ చేసే వారిగా, మీరు రోజు అనేక సవాళ్ళు ఎదుర్కొంటారు. కాని గుర్తుంచుకోండి, ఈరోజు మీరు తీసుకునే ప్రతి నిర్ణయం, రేపటి రోజు మీరు వదిలివెళ్ళే వారసత్వముపై ప్రభావం చూపుతుంది. నియంత్రించుకోవలసిన సమయం వచ్చింది. మీ పెట్టుబడి వ్యూహాలను సమీక్షించుకోండి, స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోండి మరియు మీ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేయడం వైపుకు చర్యలు తీసుకోండి. మీ తదుపరి చర్య మీ కుటుంబ ఆర్థిక భవిష్యత్తును నిర్వచించవచ్చు.

## చలికాలంలో ఆస్తమా రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఆస్తమా దీనినే ఉబ్బసం అని కూడా అంటారు. మనిషికి దీర్ఘకాలికంగా ఊపిరి అందకుండా చేసే శ్వాసకోశ వ్యాధి. పిల్లల నుంచి పెద్దల వరకు వయసు తేడా లేకుండా ఈ సమస్యను ఎదుర్కొంటూ ఉంటారు. పిల్లల్లో జలుబు వంటి ఆరోగ్య సమస్యలు ప్రభావితం చేస్తే.. పెద్దల్లో దుమ్ము, ధూళి, వాయు కాలుష్యం, మానసిక ఆందోళన, వ్యాయామం వంటి మొదలైన అంశాలు ట్రిగర్ చేస్తాయి. ముఖ్యంగా చలికాలంలో ఈ ఆస్తమా ప్రభావం మరింత మ్కువగా ఉంటుంది.

**చలికాలంలో చల్లనిగాలి..** గాలి నాణ్యతలో క్షీణింపు వంటివి ఆస్తమా ప్రభావాన్ని పెంచుతాయి. కాలుష్య కారకాలకు గురై.. శ్వాసనాళాల్లో ఇబ్బందులు ఏర్పడుతాయి. సెన్సిటివ్గా మారి.. వాపు కలుగుతుంది. అందుకే శీతాకాలంలో ఆస్తమా ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. ఆస్తమాను తగ్గించుకోవడానికి కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలని సూచిస్తున్నారు. ఇంతకీ ఆ టిప్స్ ఏంటి? ఆస్తమాను కంట్రోల్ చేయడంలో అవి ఏవిధంగా హెల్ప్ అవుతాయో చూసేద్దాం.

### చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలివే..

**వెచ్చగా ఉండేందుకు :** చలికాలంలో చల్లదనాన్ని, చలిగాలుల నుంచి కాపాడుకునేందుకు దుస్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. స్వెటర్స్ ధరించడమే కాకుండా లేయరింగ్ పద్ధతిలో దుస్తులు వేసుకోవాలి. చేతులకు గ్లౌవ్స్ కచ్చితంగా వాడాలి. కాళ్లకు చలి తగలకుండా షూలు వేసుకోవాలి. బయటకు వెళ్తే తలని స్కార్ఫ్ లేదా టోపీతో కవర్ చేయాలి. ముఖానికి మాస్క్ కచ్చితంగా పెట్టుకోవాలి. దీనివల్ల చల్లగాలి ప్రభావం తగ్గుతుంది. ఆస్తమా ప్రభావం తగ్గే అవకాశాలు ఎక్కువ.


**హ్యూమిడిఫైర్ :** వింటర్లో గాలిలో తేమ తక్కువగా ఉంటుంది. పొడిగాలి ఆరోగ్యాన్ని వివిధరకాలుగా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా ఆస్తమా రోగులు దీని ఎఫెక్ట్ ఎక్కువగా చూస్తారు. కాబట్టి గాలిలో తేమను పెంచేందుకు, చికాకును తగ్గించేందుకు హ్యూమిడిఫైర్ని ఉపయోగించాలి. ఇది పొడిగాలిని తగ్గించి.. శ్వాసనాళాలపై ప్రతికూల ప్రభావం లేకుండా హెల్ప్ చేస్తుంది.

**వ్యాయామం :** ఇంట్లో చేయగలిగే వ్యాయామాలు చేయాలి. ఇవి మిమ్మల్ని యాక్టివ్గా ఉంచి.. వేడిగా ఉంచడంలో హెల్ప్ చేస్తాయి. అలాగే ఆస్తమా సమస్యలు రాకుండా చేస్తాయి. యోగా, బ్రీతింగ్ ఎక్సర్సైజ్లు, ఎరోబిక్స్ వంటివి శ్వాస సమస్యలను దూరం చేస్తాయి. మెడిటేషన్ ఒత్తిడిని తగ్గించి.. ఆస్తమా ప్రభావాన్ని తగ్గిస్తుంది.

**హైడ్రేషన్ :** ఏకాలంలోనైనా హైడ్రేటెడ్గా ఉండడం చాలా అవసరం. ముఖ్యంగా ఆస్తమా ఉన్నవారు చలికాలంలో నీరు తాగడాన్ని అస్సలు మరచిపోకూడదు. హైడ్రేట్డా ఉండడం వల్ల పొడిగాలి ప్రభావం ఎక్కువగా ఉండదు. చర్మానికి, జుట్టుకు కూడా మంచి ప్రయోజనాలు అందుతాయి.

**ట్రిగర్స్ :** ఆస్తమాను ట్రిగర్ చేసే కొన్ని అంశాలు ఉంటాయి. ఒక్కొక్కరిని ఒక్కో అంశం ప్రభావితం చేస్తుంది. కొందరిని స్మోకింగ్ ట్రిగర్ చేస్తే.. మరికొందరిని పొడిగాలి, ఫుడ్ కూడా ట్రిగర్ చేస్తుంది. దుమ్ము, కాలుష్యం కూడా ఆస్తమాకు ట్రిగరింగ్ పాయింట్లా చెప్పొచ్చు. ఇలా అనేకరకాల ట్రిగరింగ్ పాయింట్స్ ఉంటాయి. వాటిని వీలైనంత వరకు అవాయిడ్ చేయాలి. అలాగే ఏ పని చేసినా.. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.

**మందులు :** ఆస్తమాను కంట్రోల్ చేసేందుకు వైద్యులు సూచించే మందులు కచ్చితంగా ఉపయోగించాలి. ఇన్హేలర్ని మీకు అందుబాటులో ఉంచుకోవాలి. ఆస్తమా ట్రిగర్ అయిన సమయంలో ఇన్హేలర్ని కచ్చితంగా ఉపయోగించాలి. ఈ అంశాలన్నీ చలికాలంలో ఆస్తమాను కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. అలాగే వాటి ప్రభావాన్ని తగ్గిస్తాయి. వైద్యులు, నిపుణుల సూచనలు తీసుకుంటే మీరు మరిన్ని మంచి ఫలితాలు పొందుతారు.



# అప్పుడు గుంటూరు కారం... ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం - మీనాక్షీ చౌదరి

ప్రస్తుతం టాలీవుడ్ లో సంక్రాంతికి రాబోతున్న సినిమాల గురించి చర్చ ఓ రేంజ్ లో సాగుతోంది. సీనియర్ హీరోలు బాలయ్య 'డాకు మహారాజ్', వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలతో థియేటర్లలోకి వస్తుంటే, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' మూవీతో ప్రపంచవ్యాప్తంగా ఉన్నతన అభిమానులను పలకరించబోతున్నారు. ఈ సినిమాలన్నీ కూడా రెండు రోజుల వ్యవధిలోనే థియేటర్లలోకి రాబోతున్నాయి. అయితే 'సంక్రాంతికి వస్తున్నాం' టీం మాత్రం ప్రమోషన్ల పరంగా దుమ్ము రేపుతోంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్ హీరోగా, దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ సినిమాకు బీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూర్చారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ అయిన పాటలు ప్రేక్షకులకు తెగ నచ్చేసాయి. ఓవైపు ఈ పాటలు మార్మోగిపోతుంటే, మరోవైపు 'సంక్రాంతి వస్తున్నాం' టీం వరుస ప్రమోషన్లతో బిజీ బిజీగా ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో ఐశ్వర్య రాజేష్ తో పాటు హీరోయిన్ గా నటిస్తున్న మరో బ్యూటీ మీనాక్షి చౌదరి ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అందులో ఆమె ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించారు.

**సంక్రాంతి సెంటిమెంట్**

'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ జనవరి 14న రిలీజ్ కాబోతోంది. ఈ సందర్భంగా తాజా ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ "లాస్ట్ ఇయర్ సంక్రాంతికి 'గుంటూరు కారం' సినిమాతో ప్రేక్షకుల ముందు వచ్చాను. ఇక ఇప్పుడు 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ప్రేక్షకులను పలకరించబోతున్నాను. ఫస్ట్ టైం కామెడీ జానర్ లో కాప్ రోల్ ప్లే చేయడం ఎక్సైటింగ్ గా ఉంది. ఈ సినిమాలో యాక్షన్ సీక్వెన్స్ కూడా చేశాను. నన్ను నేను నిరూపించుకునే మంచి కథలు, పాత్రలు ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. నిజానికి కాప్ రోల్ చేయాలనేది నా డ్రీమ్. మా డాడీ ఆర్మీ ఆఫీసర్. కాబట్టి ఆఫీసర్ బాడీ లాంగ్వేజ్ పై ఐడియా ఉంది. ఇలా కెరీర్ బిగినింగ్ లోనే ఇలాంటి పాత్ర చేయడం సంతోషంగా ఉంది.

**వెంకీ, అనిల్ రావిపూడితో వర్క్ ఇలా...**

ఇక వెంకటేష్ గారితో వర్క్ చేయడం గురించి మాట్లాడుతూ "ఆయన ఒక వండర్ ఫుల్ హ్యూమన్. ఎప్పుడూ సంతోషంగా ఉంటారు. కామెడీ టైమింగ్ అయితే అద్భుతంగా ఉంటుంది. అనిల్ – వెంకీ సూపర్ హిట్ కాంబినేషన్ సెట్లో ఉంటే మంచి ర్యాపో ఉండేది. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్ అని చెప్పొచ్చు. ఐశ్వర్య రాజేష్ మంచి యాక్టర్. ఆమెతో సినిమా చేయడం ఒక మంచి ఫ్యాన్ మూమెంట్ లా అనిపించింది. తను చాలా పాజిటివ్ గా ఉంటుంది. డైరెక్టర్ అనిల్ రావిపూడికి చాలా ఓపిక ఎక్కువ. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్" అని చెప్పుకొచ్చింది.

**బాలయ్య వన్ అండ్ ఓన్లీ ఒజి**

'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. దిల్ రాజు గారు ప్రొడక్షన్లో పని చేయడమే ఒక వండర్ ఫుల్ ఎక్స్పీరియన్స్ అనుకుంటే, ఆయన ప్రమోషన్స్ లో కూడా పాలుపంచుకోవడం ఆనందంగా అనిపించింది. మరోవైపు శిరీష్ కూడా చాలా సపోర్టివ్. వీరి ప్రొడక్షన్ లో మరిన్ని సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలోని అన్ని పాటలు సూపర్ హిట్ కావడం చూశాక, మ్యూజిక్ ఎలా బ్లాక్ బస్టర్ అయిందో... సినిమా కూడా అలాగే హిట్ అవుతుందని ఆశిస్తున్నాను" అని అన్నారు మీనాక్షి. ఇక 'అన్ స్టాపయబుల్' షోలో బాలయ్య గురించి మాట్లాడుతూ 'వన్ అండ్ ఓన్లీ ఓజీ' అన్నారు. "ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో ఒక సినిమా, మరో రెండు సినిమా చేస్తున్నాను" అంటూ తన నెక్స్ట్ మూవీస్ అప్డేట్ ఇచ్చింది





# సాయి పల్లవి శివతాండవం..

## 'తండేల్' పాట చూస్తే పూనకాలే

నాగ చైతన్య హీరోగా సాయి పల్లవి హీరోయిన్గా రూపొందిన 'తండేల్' సినిమా ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. చందు మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన బుజ్జి తల్లి పాటకు మంచి స్పందన దక్కింది. తక్కువ సమయంలోనే 50 మిలియన్ల వ్యూస్ను సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. తాజాగా తండేల్ నుంచి మరో పాట వచ్చింది. నమో నమః శివాయ... అంటూ సాగే ఈ పాటను విడుదల చేశారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ పాటలో సాయి పల్లవి డాన్స్ చూస్తూనే ఉండి పోవాలి అనిపిస్తుంది. పాటను మళ్లీ మళ్లీ చూసే విధంగా, ఆమె డాన్స్ స్టెప్స్ మళ్లీ మళ్లీ చూసే విధంగా ఉన్నాయి.సాధారణంగానే సాయి పల్లవి డాన్స్లో టాప్ హీరోయిన్. అలాంటి సాయి పల్లవికి ఇలాంటి డాన్స్కి స్కోప్ ఉన్న పాట పడితే ఎలా ఉంటుందో మరోసారి నిరూపించింది. గతంలో శ్యామ్ సింగరాయ్ సినిమాలో తన డాన్స్తో కట్టిపడేసిన సాయి పల్లవి ఆ తర్వాత పలు సినిమాల్లో డాన్స్ చేసినా ఆమె స్థాయికి తగ్గట్టుగా లేదు అనే చిన్న అసంతృప్తి ఫ్యాన్స్లో కనిపించేది. ఆ అసంతృప్తి ఈ పాటతో తొలగి పోతుంది. సాయి పల్లవి శివతాండవం అద్భుతంగా ఉంది. వందల మంది డాన్సర్లతో చేసిన ఈ పాట సినిమా స్థాయిని పెంచే విధంగా ఉంది. ఈ పాటలో నాగ చైతన్య సైతం తన పరిధిని దాటి మరీ డాన్స్ చేసేందుకు కష్టపడ్డట్లుగా కనిపిస్తుంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ పాటకు జొన్నవిత్తుల సాహిత్యంను అందించారు. వీజే శేఖర్ కొరియోగ్రఫీ అందించారు. అనురాగ్ కులకర్ణి, హరిప్రియ ఈ పాటను పాడారు. సాయి పల్లవి లంగా ఓనీ లుక్లో సింపుల్ అండ్ స్వీట్గా ఉన్నారు. ముఖ్యంగా సాయి పల్లవి మేకోవర్ ఆకట్టుకుంది. తండేల్ సినిమాపై ఉన్న అంచనాలు భారీగా పెరిగాయి. తండేల్ సినిమా జాలరీ యువకుడి నేపథ్యంలో సాగుతుంది. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా తప్పకుండా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకంను మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. తండేల్కి సాయి పల్లవి సెంటిమెంట్ కలిసి వస్తుందని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు.సంక్రాంతికి రావాలని ప్రయత్నించిన 'తండేల్'ని ఫిబ్రవరి నెలలో విడుదల చేయబోతున్నారు. బన్నీ వాసు ఈ సినిమా గురించి మాట్లాడుతూ నాగ చైతన్య, సాయి పల్లవిల కెరీర్ బెస్ట్ మూవీ అవుతుందని అన్నారు. వీరిద్దరి కాంబోలో ఇప్పటికే శేఖర్ కమ్ముల కాంబినేషన్లో లవ్ స్టోరీ సినిమా వచ్చి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అంతే కాకుండా ఇటీవల సాయి పల్లవి అమరన్ సినిమాతో వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. కనుక తండేల్ సినిమా సైతం అదే స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే విశ్వాసంను అంతా వ్యక్తం చేస్తున్నారు. ఆ విశ్వాసం మరింతగా పెరిగే విధంగా నమో నమః శివాయ లిరికల్ వీడియో ఉంది. సాయి పల్లవి డాన్స్తో పాటు నటనతో మరోసారి అలరించబోతుంది.

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)


నిర్వహణ :

స్వర్ణకంకణ సన్మానిత, జ్యోతిష్య చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

డా॥ఈడుప్పుగంటి పద్మజారాణి



91 9849250852,

91 7506976164

padma.suryapaper@gmail.com


# 5.1 .2025 నుంచి 11.1.2025 వరకు



## మేష రాశి

అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

ఆధ్యాత్మిక ఆలోచనలతో సంవత్సరాన్ని స్వాగతం పలుకుతారు. కుటుంబంలో భాగస్వామితో అన్యోన్యతను పెంచుకోవడానికి ప్రయత్నాలు చేయాలి. మాట పట్టింపులు లేకుండా, వాగ్వాదములకు చోటు ఇవ్వకుండా ముందుకు సాగాలి. ప్రారంభం అధిక ఖర్చులతో మొదలైనప్పటికీ అవి ఉపయోగకరంగా ఉంటాయి. ఆత్మసంతృప్తిని వ్యక్తిగత అభివృద్ధిని కలిగిస్తాయి. లో కొత్త వ్యక్తుల పరిచయాలు.లాభాలు వచ్చిన ప్పటికీ వాటిని దుర్వినియోగము కాకుండా అనుకూలంగా మరల్చు కోవడానికి ప్రయత్నములు చేయాలి. వారము మధ్యలో ప్రతి విషయంలోనూ మానసికంగా ఆందోళన, వైరాగ్యంగా ఆలోచనలు ఉన్నప్పటికీ అధిగమించే ప్రయత్నం చేయాలి. సంతానము అభివృద్ధి కొరకు ఆలోచిస్తారు. కుటుంబ సఖ్యత. కుటుంబ వార్త ఆనందాన్నిస్తుంది.



## వృషభరాశి

కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

సంవత్సరం ప్రారంభం కుటుంబ సభ్యులతో సంతానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో, చిన్ననాటి స్నేహితుల పలకరింపులతో ఉత్సాహంగా గడుస్తుంది. ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శిస్తారు.వృత్తిలో ఆశించిన స్థానాన్ని పొందటానికి అధిక శ్రమ పడతారు. తగిన గుర్తింపు పొందుతారు. మనసులోని కోరికలు నెరవేరుతాయి. సంతోషంగాశుభవార్తలతోవృత్తిపరమైనఅభివృద్ధితో, మొదలవుతుంది. తండ్రి నుంచి, దూర ప్రదేశాల నుంచి విలువైన బహుమానాలు అందుకుంటారు. వృత్తిలో గౌరవం, ఆదాయపరమైన పెరుగుదల, ఆశించిన ప్రదేశములకు స్థానచలనమునకు ప్రయత్నాలు అనుకూలంగా ఉండడం ఆనందాన్ని స్థాయి. వారం మధ్యలో వృత్తిపరంగా నూతన బాధ్యతలు ప్రయాణాలు, కొత్త వ్యక్తుల కలయిక, శ్రమ ఉన్నప్పటికీ చలాకీగా వాటిని అధిగమిస్తారు.



## మిధున రాశి

మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో వృత్తిపరంగా ఉన్నత అధికారుల సహకారంతో పనులు నెరవేరుస్తారు. నూతన విషయాలు నేర్చుకుంటారు. సమయమునకు తగిన ఆహార స్వీకరణ అవసరము. భూమికి సంబంధించిన అంశములలో కొంత ఘర్షణాత్మకంగా ఉంటుంది.వృత్తిపరంగా అధిక బాధ్యతలు శ్రమ ఉంటాయి. గౌరవం పెరుగుతుంది. ఇతరులకు సహకరిస్తారు. తోబుట్టువులతో నిదానమవసరం. నూతన బాధ్యతలు అధికముగా ఉండటం వల్ల ఆరోగ్యపరంగా కొంత ఇబ్బంది పడతారు. వారం మధ్యలో ఒక వార్త ఘర్షణతో కూడిన ఆనందాన్నిస్తుంది. మిత్రులతో సన్నిహితులతో కలిసి చర్చిస్తారు. ఆత్మీయుల సహకారంతో కోరుకున్న విషయంలో పనులు ముందుకు సాగుతాయి.



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంవిద్యా పరంగా అభివృద్ధి పరంగా ఉంటుంది. పెద్దలు గురువుల ఆశీస్సులతో ముందుకు సాగుతారు. ఆత్మీయ వ్యక్తుల సహకారం మీకు మనోధీర్యాన్ని ఇస్తుంది. విదేశీ ప్రయత్నం చేయువారికి చాలా వరకు అనుకూలంగా ఉంది. సంతానానికి అభివృద్ధి కరంగా, విదేశీ పరమైన విద్యకి అవకాశంగా సూచనలు ఉన్నాయి.అధిక ఖర్చులు ఉన్నప్పటికీ, అవి సంతోషాన్ని , ఉపయోగపడ్డాన్ని సూచిస్తున్నాయి. వారం మధ్యలో వృత్తిపరంగా కొంత అధిక శ్రమకు, అపార్థములకు, నూతన బాధ్యతలకు అవకాశము ఉంది. వృత్తిపరమైన వైరాగ్యంతో తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదు. వృత్తిపరముగా సంబంధం లేని వ్యక్తుల విమర్శలు చికాకును కలిగిస్తాయి. వాహనములను నడిపేటప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.



## సింహ రాశి

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలో ముఖ్యమైన విషయాలలో ప్రయాణాలలో వాయిదాలకి అవకాశం ఉంది. ప్రయాణాలలో చికాకులు, నూతన వ్యక్తుల పరిచయాలు ఇబ్బంది కలిగించినప్పటికీ ఆత్మ బలముతో వాటిని జయిస్తారు.ఆరోగ్యం పై శ్రద్ధ అవసరము. తోబుట్టువులతో ఆత్మీయులతో విభేదాలు రాకుండా వీలైనంతవరకూ మౌనం పాటించటమేలు. ఆకస్మిక ఖర్చులు అధికంగా ఉంటాయి. వారం మధ్యలో భాగస్వామికి ఆరోగ్యపరంగా శ్రద్ధ తీసుకుంటారు. ఆగిన పనులు ముందుకు సాగుతాయి. గురువులని పెద్దలని కలిసి ఆశీర్వచనం తీసుకుంటారు. ఆధ్యాత్మిక క్షేత్ర పర్యటన ఆనందాన్నిస్తుంది. వారం చివరిలో భాగస్వామ్య వ్యాపారాలలో అనుకూలంగా ఉంటుంది. జీవిత భాగస్వామికి వృత్తిపరమైన అభివృద్ధి.



## కన్యా రాశి

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో జీవిత భాగస్వామితో అనుకూలమైన చర్చలు చేస్తారు కుటుంబ వార్తలను ఆహ్లాదకరంగా ఉంటుంది కొత్త నిర్ణయాలు తీసుకుంటారు వ్యక్తిగత శ్రద్ధ, రోగనిరోధక శక్తి పెరుగుతాయి. పాత బాకీలు వసూలు అవుతాయి. పనులలో ఆలస్యాలు ఆటంకాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత విభేదాలు రాకుండా సంయమనం పాటించాలి. ఆత్మీయ సోదర వర్గం సహకారం అనుకూలంగా ఉంటుంది. వారం మధ్యలో ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి ఆకస్మిక ఖర్చులు చికాకులు కలిగిస్తాయి. దీర్ఘకాలికి పెట్టుబడులు పైన ఆసక్తి ఉండదు. మాటల విషయంలో కంటి విషయంలో జాగ్రత్తలు అవసరం. ఉన్నది ఉన్నట్లు మాట్లాడటం వల్ల ఇతరులు అపార్థం చేసుకునే అవకాశం ఉంది. ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి.



## తులారాశి

చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఉన్నత వ్యక్తులని కలుస్తారు. వారి ఆశీస్సులు తీసుకుంటారు. మీ ఆలోచనలు బాగుంటాయి సృజనాత్మకత బాగుంటుంది. అనుకున్న విషయాలు సత్ఫలితాలు నిస్తాయి.సంతానముతో, ఆత్మీయ వ్యక్తులతో ఆహ్లాదకరంగా గడుపుతారు. రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి. ఇంతకుముందు రుణములు తీసుకున్న వారి చెల్లిస్తారు. వారం మధ్యలో భాగస్వామ్య సంబంధాలు ఇబ్బంది పెట్టకుండా, అపార్థాలకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వృత్తిపరమైన అంశములలో, సామాజిక సంబంధాలలో వైరాగ్య భావనల అధికంగా ఉంటాయి. వాటిని అధిగమించే ప్రయత్నాలు చేయాలి. భాగస్వామి ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వాగ్వాదములకు దూరంగా ఉండాలి. అంశాలలో ఆధ్యాత్మిక అభివృద్ధిప్రయత్నాలు చేయాలి.



## వృశ్చిక రాశి

విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

సంవత్సరం ప్రారంభంగృహ వాతావరణం ఉత్సాహంగా ఉంటుంది. ఆరోగ్యం బాగుంటుంది. సంతాన విద్య అభివృద్ధికి సంబంధించిన విషయాలు వింటారు. ఆలోచనలు ఉద్వేగ పూరితంగా ఉన్నప్పటికీ ఫలవంతంగా ఉంటాయి. ఆకస్మిక బహుమానాలు అందుకుంటారు, భాగస్వామి కి సంబంధించి కొత్త నిర్ణయాలు ఆశాజనకంగా ఉంటాయి.విందు వినోదాలతో, ఆహ్లాదకరంగా సంతోషంగా స్నేహితులతో బంధుమిత్రులతో ప్రారంభమవుతుంది. వారం మధ్యలో అధిక శ్రమ, నూతన బాధ్యతలు, పోటీలలో విజయం కొరకు చేయి ప్రయత్నాలు, పూర్వరుణాలుచెల్లిస్తారు, బంధుమిత్రుల రాకతో సందడి వాతావరణం. దీర్ఘకాలిక అనారోగ్యాల నుంచి ఉపశమనం పొందుతారు.వాతావరణం మీకు అనుకూలంగా ఉంటుంది, గుర్తింపు గౌరవం శ్రమకు తగ్గిన ప్రతిఫలాన్ని పొందుతారు.



## ధనస్సు రాశి

మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరషాఢ 1వ పాదము

వారం ప్రారంభంలో వ్యవసాయ అంశములు అనుకూలంగా ఉంటాయి. మిత్రులతో అనుకూలంగా ఉంటుంది. వృతిపరం గా దూర ప్రదేశాలలో తోబుట్టువులకు నూతన అవకాశములు. మీ సహకారం ఉంటుంది వారికి తల్లి ఆరోగ్య ఆదాయం అభివృద్ధికరంగా ఉంటుంది. వాహనము కొరకు, గృహ నిర్మాణం కొరకు ప్రయత్నాలు చేస్తారు. విద్యార్థులు విద్యాపరమైన అంశములు మీద శ్రద్ధను పెంచుకోవాలి. వారం మధ్యలో స్నేహితులతో అభిప్రాయ బేధం రాకుండా జాగ్రత్త పడాలి. ఎంతోకాలం ఎదురుచూస్తున్న దూర ప్రదేశంలో నుంచి అందుకున్న ఒక వార్త ఆనందాన్నిస్తుంది. విదేశీ ప్రయత్నాలు చేస్తారు.అధిక శ్రమ బాధ్యతలు ఉన్నప్పటికీ గుర్తింపు గౌరవాన్ని పెంచుకుంటారు. వృత్తిలో బాధ్యతాయుతమైన వ్యక్తుల పరిచయాలు ఆనందాన్ని ఇస్తాయి.



## మకర రాశి

ఉత్తరషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలోనిర్ణయాలు ధైర్యంగా తీసుకుంటారు. ఆదాయము అనుకూలంగా ఉంటుంది. కుటుంబ వాతావరణం సందడిగా ఉంటుంది. దగ్గర ప్రయాణాలు చేస్తారు.మిత్రుల సహకారం ఆశించిన విధముగా అనుకూలంగా ఉంటుంది ధైర్యము, పరాక్రమం పెరుగుతుంది. వారము మధ్యలో గృహ వాతావరణం, ముఖ్యంగా తల్లి ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. విద్యార్థులు విద్య మీద ఆసక్తి పెంచుకోవాలి. గృహ వాహన సంబంధ అంశములలో చిన్నపాటి రిపేర్లకు మరమ్మతులకు అవకాశం. వృత్తిపరంగా అధిక బాధ్యతలు శ్రమ ఉన్నప్పటికీ మీరు సమయానికి మీ పనిచేసే ఉన్నత అధికారుల ప్రశంసలను పొందుతారు. దానివలన వృత్తిపరమైన అలసట, అనారోగ్య భావనలు.



## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో యదార్థవాది బంధు విరోధి అన్నట్లుగా మాట్లాడే మాట నిక్కచ్చిగా ఉండటం వల్ల కొందరు ఇబ్బంది పడే అవకాశం ఉంది. కొన్ని పనులలో ఆటంకాలు ఆలస్యాలు ఉన్నప్పటికీ పట్టుదలగా వెళ్లే ప్రయత్నాలు. మాట విలువ గౌరవం పెరుగుతుంది నూతన వృత్తి కోసం ప్రయత్నం చేసే వారికి చాలా వరకు అనుకూలంగా ఉంటుంది. వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. చాలాకాలంగా చూస్తున్న రావలసిన ఆదాయమును అందుకుంటారు. సంతాన అభివృద్ధి కొరకు కొత్త ప్రయత్నాలు చేస్తారు. వారి కొరకు సమయాన్ని కేటాయిస్తారు. వారం మధ్యలో వ్యక్తుల సహకారం పెరుగుతుంది. నిర్ణయాలు తీసుకుంటారు. వాటిని అమ లు చేయడములో చేసే ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. ఆధ్యాత్మిక వ్యక్తుల సహకారం,



## మీనరాశి

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభ ఆరోగ్యం బాగుంటుంది. శారీరక శ్రద్ధ, అలంకరణమీద ఆసక్తి పెరుగుతాయి. భాగస్వామితో కలిపి నూతన నిర్ణయాలు తీసుకుంటారుఉత్సాహంగా ఉల్లాసంగా ఉంటుంది. మనసులోని కోరికలన్నీ నెరవేర్చుకోవడానికి కృషి చేస్తారు. దూర ప్రయాణానికి సంకల్పం చేస్తారు. ఆకస్మికమైన ఖర్చులు ఉంటాయి..కుటుంబ ఆదాయంలో కొంత ఆటంకాలు ఉంటాయి, కన్ను మరియు పన్ను వంటిఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. అవసరమైతే వైద్యుల్ని సంప్రదించాలి. వ్యక్తిగత సంతోషం కొరకు అధికమైనప్పటికీ ఆనందాన్నిస్తాయి. ఇతరులకు రుణములు ఇస్తారు. సంతానపరమైన అంశములలో అభివృద్ధికి సంబంధించిన విషయాలు ఆలోచన రేకెత్తి స్థాయి. గృహ ఆదాయం బాగుంటుంది.



అంజలి